## శ్రీరామ్ విజయోత్సవ యాత్రకు మంత్రికి ఆహ్వానం



16లో..


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 3, డిసెంబర్, 2022 16 పేజీలు


### సరిహద్దు ప్రాంతాలు

# కట్టుదిట్టం..



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

నేటి నుండి మావోయిస్టు ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం(పిఎల్‌జీఏ) వారోత్సవాల నేపథ్యంలో తెలంగాణ సరిహద్దు గ్రామాల్లో ఉత్కంఠ నెలకొంది. ఓవైపు పోలీసుల తనిఖీలు మరో వైపు మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో అటవీ గ్రామాల ప్రజల భయాందోళనకు గురవుతున్నారు.

16 లో..



- పోలీసు నిఘా నీడలో సరిహద్దు గ్రామాలు
- అడుగడుగునా వాహన తనిఖీలు..
- పిఎల్‌జీఏ వారోత్సవాలతో హై అలర్ట్

### హన్మకొండలో దారుణం..

## హాస్టల్ యువతిపై అత్యాచారం..



వరంగల్ క్రైం, డిసెంబర్ 2, ప్రభాతవార్త:

ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న యువతిపై ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత మరో వ్యక్తితో శారీరక సంబంధం పెట్టుకోవాలని నెల రోజుల పాటు చిత్ర హింసలకు గురి చేశాడు. వేధింపులు తట్టుకోలేక యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటన హన్మకొండలో జరిగింది. హాస్టల్‌లో ఉంటున్న బాలికపై లైగింక దాడికి పాల్పడిన కేసులో ముగ్గురిపై హన్మకొండ పోలీసులు బుధవారం అత్యాచారం కేసు నమోదు చేశారు. 16లో..

### తూర్పు ఎమ్మెల్యే పిఏను ఉరి తీయాలి

- దళిత మహిళపై లైంగిక దాడి అమానుషం
- ఎమ్మెల్యే అండదండలతో అకృత్యాలు
- ఉన్నాదిని కాపాడే ప్రయత్నం చేయడం నేరం
- కొండా దంపతులు సురేఖ మురళీధర్ రావు



16లో..

## పురుగుల అన్నం తినలేం..

వార్డెన్, వర్కర్ వేధింపులు ఎక్కువైనయ్...

ఆదర్శ పాఠశాల బాలికల వసతీగృహం ఎదుట విద్యార్థుల నిరసన.



పర్వతగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

పురుగుల అన్నం తినలేకపోతున్నామంటూ శుక్రవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహం ఎదుట విద్యార్థులు ఆందోళనకు దిగారు. విద్యార్థులు ఆ ఒదోళనను విరమించకుండా డీఈవో రావాలంటూ పురుగుల అన్నం తినలేక కడుపు మాడ్చుకుంటున్నామని రోదిస్తున్నారు.

### మంచుగడ్డలా కరుగుతున్న

# ప్రభుత్వ భూములు

- అధికారులను బెదిరించే నేతలు ఎవరు?
- చేతిలో అధికారం ఉంటే అనుకున్నది జరగాలా?
- మానుకోట పట్టణంలో ప్లాట్లు చేసి అమ్ముతున్న నేతలు



16 లో..

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా, మున్సిపాలిటీ పరిధిలోని 551, 287 సర్వే నెంబరులలో ఎకరాల కొద్ది ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఈ మధ్య కాలంలో కొంతమంది బడా నాయకులు అధికారం చేతిలో ఉంటే చాలు అనుకొని ఆ పదవులను అడ్డు పెట్టుకొని కంటికి కనబడ్డ ప్రాంతాలలో భూములను దర్జాగా కొంతమంది అధికారుల సహకారంతో ఆక్రమించుకొని దర్జాగా ఆ భూములను ప్లాట్లుగా చేసి అమ్ముతున్న సంఘటనలు ఉన్నాయి. ఇదిలా ఉండగా పట్టణంలోని నందినగర్ ప్రాంతంలో 287 సర్వేనెంబర్‌లోని 47 ఎకరాల ప్రభుత్వ భూమిని 2001-02 సం॥లో రెవెన్యూ అధికారులు హద్దులు పెట్టి మున్సిపల్ అధికారులకు అప్పగించారు. అయితే ఆ భూమిలో కొంతభాగం మున్సిపల్ అధికారులు చదును చేసి మొక్కలు కూడా పెట్టారు.

# ఆస్పత్రులు అన్ని వేళల్లో శుభ్రంగా ఉంచాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**



**కొత్తగూడెం, డిసెంబర్ 2 – ప్రభాతవార్త:** ఆస్పత్రులు అన్ని వేళల్లో నీట్‌గా ఉంచాలని జిల్లా కలెక్టరన దురిశెట్టి అనుదీప్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బయోమెట్రిక్ హాజరు, సిబ్బంది సమయ పాలన పాటించడం, పారిశుధ్య కార్యక్రమాలు, పరిశుభ్రత తదితర కార్యక్రమాలపై వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్య విధాన పరిసత్ ఆస్పత్రుల్లో బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేయాలని, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. ప్రసూతి వైద్యులతో పాటు ఇతర సిబ్బందిని కూడా నియమించుకున్నామని, సిబ్బంది కొరత తీరిందని అన్నారు. అన్ని సీహెచ్‌సీల్లో మరమ్మతు పనులు ఈ నెల 12వ తేదీ వరకు పూర్తి చేయాలని చెప్పారు. సిబ్బంది కొరత తీరింది కాబట్టి ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరగాలని హెచ్చరించారు. గర్భిణీలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహణలో తప్పుడు నివేదికలు ఇవ్వొద్దని చెప్పారు. రక్తహీనతను గమనించకపోవడం వల్ల మరణాలు సంబవిస్తున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో డీఎంఈ ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌రావు, పర్యవేక్షకులు డాక్టర్ కుమారస్వామి, ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, సీహెచ్‌సీల పర్యవేక్షకులు, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

# కాలగర్భంలో నావిగేషన్ కెనల్

**-కనుమరుగు అవుతున్న బ్రిటిష్ కాలం నాటి నావిగేషన్ కెనల్**

**-నాడు కర్రతెప్పలు, లాంఛీలతో సందడిగా కాలువ**

**-అన్యాక్రాంతమవుతున్న ఇరిగేషన్ భూములు**

**-పూర్వవైభవం సంతరించుకునేనా ...?**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** నాడు బ్రిటిష్ కాలంలో ఇంజనీరింగ్ పనితనానికి నిదర్శనంగా నిలిచిన దుమ్ముగూడెం వద్ద ఉన్న నావిగేషన్ కెనల్ కాలగర్భంలో కలిసి కనుమరుగు అవుతుంది. ఆ నావిగేషన్ కెనల్ ద్వారా గతంలో కర్రతెప్పలు, లాంచీలు తిరుగుతూ సందడి వాతావరణం ఉండేది. కాలక్రమేణా ఇరిగేషన్ శాఖ అధికారులు నావిగేషన్ కెనల్ నిర్వహణపై శ్రద్ద చూపకపోవడంతో బ్రిటిష్ కాలంనాటి నావిగేషన్ కెనల్ కనుమరుగు అవుతుంది. 1864వ సంవత్సరంలో బ్రిటిష్ హాయాంలో ఆనాటి ఇంజనీర్ సర్‌ఆర్ధర్‌కాటన్ దుమ్ముగూడెం వద్ద గోదావరి నదిపై ఆనకట్టును నిర్మించాడు. అప్పుడు దుమ్ముగూడెం వద్ద గోదావరిపై రవాణా సౌకర్యం కలిగేలా ఒక నావిగేషన్ కెనల్‌ను నిర్మించారు. ఆ నావిగేషన్ కెనల్‌పై హెడ్‌లాక్స్ వద్ద దిగువన టెయిల్‌పాండ్‌లాక్స్‌ను నిర్మించారు. నాడు రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో తక్కువ ఖర్చుతో రాజమండ్రి వద్ద పేపర్‌మిల్లుకు అవసరమైన ముడిసరుకు వెదురు బొంగులను తెప్పలుగా కట్టి గోదావరి నదిపై తీసుకువెళ్తూ దుమ్ముగూడెం వద్ద ఆనకట్టు నిర్మించడంతో హెడ్‌లాక్స్ ద్వారా నావిగేషన్ కెనల్‌లోకి ప్రవేశించి టెయిల్‌పాండ్ లాక్స్ ద్వారా మరలా గోదావరిలోకి తెప్పలు ప్రవేశించి రాజమండ్రి వెళ్తుండేవి. అలాగే రాజమండ్రి నుండి లాంచీల ద్వారా నిత్యావసర సరుకులు, గోదావరి మార్గంలో ఈ నావిగేషన్ కెనల్ ద్వారా ఎగువన ఉన్న వెంకటాపురం, పేరూరు వెళ్తుండేవి. గోదావరి పరిసర ప్రాంతాల ప్రజల్లో లాంఛీ రేవులను నిర్మించి లాంచీల ద్వారా నిత్యావసర సరుకులు సరఫరా అవుతుండేవి. కాలక్రమేణా రోడ్డు మార్గాలు తయారవ్వడంతో జలమార్గం ద్వారా రవాణా తగ్గిపోయింది. 1986 వరకు ఈ నావిగేషన్ కెనల్ ద్వారా లాంఛీలు, కర్రతెప్పలు తిరుగుతుండేవి. కాలక్రమేణా గోదావరి వరదలు, కెనల్ మెంటినెన్స్ లేకపోవడంతో నావిగేషన్ కెనల్ శిథిలావస్థకు చేరుకుంది. నాడు బ్రిటిష్ హయాంలో ఇంజనీరింగ్ పనితనానికి నిదర్శనంగా ఈ నావిగేషన్ కెనల్ దర్శనమిస్తుంది. కాలక్రమేణా ఇరిగేషన్ శాఖ ఈ నావిగేషన్ కెనల్ నిర్వహణ ,మరమ్మత్తులు నిర్వహించకపోవడంతో కాలగర్భంలో కలిసిపోయింది. నాడు దుమ్ముగూడెం హెడ్‌క్వార్టర్‌గా ఇరిగేషన్ శాఖలో సుమారు 30 నుండి 40 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తూ నావిగేషన్ కెనల్‌కు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగిస్తూ శుభ్రపరిచేవారు. నేడు అటువంటి చర్యలు లేకపోవడం వలన కాలగర్భంలో కెనల్ కలిసిపోయింది. టెయిల్‌ఫాండ్ వద్ద ఉన్న లాక్స్ మరమ్మత్తులకు నోచుకుని నీటి ప్రవాహంగా కొట్టుకుపోయాయి. అలాగే ఇరిగేషన్ శాఖకు చెందిన కొన్ని ఆస్తులు కూడా అన్యాక్రాంతం అవుతున్నాయి. హెడ్‌లాక్స్ నుండి టెయిల్‌ఫాండ్‌ల లాక్స్ వరకు సుమారు 3 కి.మీ మేర కరకట్ట ఎంతో పరిశుభ్రంగా ఉండేది. నేడు భారీ వృక్షాలు పెరిగి కాలగర్భంలో కలిసి పోయిందా అన్నట్లు దర్శనమిస్తుంది.

**-అన్యాక్రాంతమవుతున్న ఇరిగేషన్ భూములు**

దుమ్ముగూడెం వద్ద హెడ్‌లాక్స్ నుండి టెయిల్‌ఫాండ్ లాక్స్ వరకు ఉన్న ఇరిగేషన్ శాఖకు చెందిన భూములు అన్యాక్రాంత అవుతున్నాయి. టెయిల్‌ఫాండ్ సమీపంలో ఇరిగేషన్ శాఖ సరైన ఆలనా పాలనా లేక కొందరు భూములను ఆక్రమిస్తున్నారు. నాటి బ్రిటిష్ హయాం నుండి 1986 గోదావరి వరదల వరకు జలకళతో కళకళలాడిన నావిగేషన్ కెనల్ నేడు కాలగర్భంలో కలిసి పోవడం పట్ల ఈ ప్రాంత ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అలాగే సందర్శకులు కూడా ఈ నావిగేషన్ కెనల్‌ను సందర్శించి సేద తీర్చేవారు. ఏది ఏమైనా నావిగేషన్ కెనల్ పూర్వవైభవం తీసుకురా వాలంటే ఇరిగేషన్ శాఖకు చెందిన ఉన్నతాధి కారులు దృష్టి సారించి నాడు బ్రిటిష్ కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# 78.34 శాతం ఓటరు ఆధార్ అనుసంధాన ప్రక్రియ



**కొత్తగూడెం, డిసెంబర్ 2 – ప్రభాతవార్త:** జిల్లాలో ఓటరు ఆధార్ అనుసంధాన ప్రక్రియ 78.34 శాతం జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ అన్నారు. శుక్రవారం ఢిల్లీ నుంచి ముఖ్య ఎన్నికల అధికారి నితీష్ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో నవంబర్ 9న ప్రకటించిన ఓటరు ముసాయిదా ప్రకారం ప్రకటించిన ఓటర్లు నుంచి ప్రత్యేక క్యాంపులు నిర్వహించి అభ్యంతరాలను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. డిసెంబర్ 3,4 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు సవరణ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో అశోక్ చక్రవర్తిలు పాల్గొన్నారు.

# సరిహద్దు ప్రాంతాలు కట్టుదిట్టం

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మావోయిస్టులు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఏదిఏమైనా సరే మావోలను గ్రామాల్లోకి రానివ్వకుండా పోలీసులు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. దీంతో తూర్పు సరిహద్దు అటవీ గ్రామాల్లో ఒక్కసారిగా వేడిరాజుకుంది. మావోలు తమ ఉనికిని కాపాడుకునేందుకు ఏదైనా సంఘటనలకు పాల్పడే అవకాశాలు ఉన్నందున జిల్లా పోలీసు యంత్రాంగం ఒక్కసారిగా అప్రమత్తమయ్యింది. దీంతో అడుగడుగునా వాహన తనిఖీలతో పాటు అనుమానితులను ప్రశ్నిస్తున్నారు. పచ్చని పల్లెలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి యుద్ధ మేఘాలు అలుముకోవద్దని అటవీ గిరిజనులు బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పటికే మావోయిస్టులు వారోత్సవాలను విజయవంతం చేసేందుకు గాను ఆయా ప్రాంతాల్లో కరపత్రాలను విడుదల చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోదావరి పరివాహక ప్రాంతంలోని అటవీ ప్రాంతాల్లో గ్రామాల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. మావోయిస్టుల కదలికలతో పాటు పిఎల్‌జీఏ 22వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మావోయిస్టులు వ్యూహం పన్నినట్లు తెలుస్తోంది. దీంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమై మావోయిస్టుల కార్యాకలాపాలను నియంత్రించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే పోలీసులు గ్రామాల్లో నిరంతరం గస్తీ తిరుగుతూ పల్లెనిద్ర కార్యక్రమాలు చేపడుతున్నారు. అటవీ గ్రామాల యువత పెడదారిన పడకుండా ఉండేందుకు పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యాక్రమాలను ఏర్పాటు చేసి యువతను చైతన్యపరుస్తున్నారు. మావోల కదలికలపై ఎప్పటికప్పుడూ నిఘా పెంచి మావోలు ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడకుండా పోలీసు యంత్రాంగం కసరత్తు చేస్తుంది. ఏదిఏమైనా కానీ పిఎల్‌జీయో వారోత్సవాల నేపథ్యంలో ఎలాంటి అలజడులు లేకుండా ప్రశాంత వాతావరణంలో సాగాలని అటవీ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## న్యూట్రీ గార్డెన్లు ఏర్పాటుకు నీటి సౌకర్యం కోసం జాబితా అందించాలి

**కొత్తగూడెం, డిసెంబర్ 2 – ప్రభాతవార్త:** న్యూట్రీ గార్డెన్లు ఏర్పాటుకు నీటి సౌకర్యం లేని అంగన్‌వాడీ కేంద్రాల జాబితా అందజేయాలని కలెక్టర్ అనుదీప్ సంక్షేమశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చిన్నారులను రక్తహీనత నుంచి కాపాడేందుకు మొదటి దశలో చేపట్టిన చిరుధాన్యాలతో కూడిన ఆహారం ఇవ్వడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయని, అదే స్ఫూర్తితో 2వ దశలో 1079 అంగన్‌వాడీ కేంద్రాల్లో చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో అశ్వారావుపేట, బూర్గంపాడు, దుమ్ముగూడెం, పాల్వంచ, టేకులపల్లి, దమ్మపేట ప్రాజెక్టుల్లో 1079 అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ కేంద్రాల్లో 582 మంది గర్భిణీలు 4 వేల మంది బాలింతలు, 14667 మంది 3 నుంచి 6 సంవత్సరాలు చిన్నారులకు ప్రతీ బుధవారం, శనివారం చిరుధాన్యాలతో కూడిన ఆహారం అందించనున్నట్లు చెప్పారు. ఈ సమావే శంలో డీడబ్ల్యూవో వరలక్ష్మి, సీడీపీవోలు , సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## మైనార్టీ విద్యార్థులకు ఫ్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు యధావిధిగా కొనసాగించాలి

**సారపాక, ప్రభాతవార్త :** బూర్గంపహాడ్ మండలం సారపాకలోని పెద్ద మస్జిద్ (మస్జిద్ ఏ దావత్)లో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు మహమూద్‌ఖాన్ మాట్లాడుతూ .. విద్యార్థులకు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు మీద కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు విద్యార్థులకు దాదాపు 40 నుండి 50 వేల మంది విద్యార్థులు నష్టపోతున్నారని, ఈ నిర్ణయంతో పేద మధ్య తరగతి విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం పడుతుందని, అందువల్ల కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ప్రెస్ ప్రెసిడెంట్ ఎం.డీ ఖరీంపాషా, ఆర్గనైజింగ్ సెక్రటరి యాకూబ్ పాషా, సారపాక టౌన్ కార్యదర్శి ఆరిఫ్, జహీర్, రెహమాన్, షరీఫ్, మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** అంతర్జా తీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకుని సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీస్కూల్ భవిత సెంటర్ నందు దివ్యాంగ చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి 3వ తేదీ దివ్యాంగుల దినోత్సవం రోజు బహుమతులను అందజేసి వారికి దివ్యాంగ దినోత్సవం జరుపనున్నట్లు భవిత సెంటర్ ఎస్.పద్మావతి తెలిపారు.

## తాటిచెట్లు కొట్టివేతతో ఉపాధి నష్టం

దంతాలపల్లి, డిసెంబర్ 02, (ప్రభాతవార్త



కొంతమంది తాటిచెట్లను తొలగించడం వలన వాటిపై ఆధారపడి కుటుంబాలను పోషించుకునే గౌడ కులస్తులు ఉపాధి కోల్పోతున్నారని గీత కార్మికుల సంఘం గ్రామ అధ్యక్షులు బుర్ర వెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దంతాలపల్లిలో తొలగించిన తాటిచెట్లను పరిశీలించి సంబంధిత వ్యక్తులపై ఎక్సైజ్, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో చీకటి రామనర్సయ్య, ఉప్పలయ్య, శ్రీనివాస్, వెంకన్న, రాములు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ తగిలి కూలీరైతుకు తీవ్రగాయాలు

బచ్చన్నపేట, డిసెంబరు2 (ప్రభాతవార్త :



మండలంలోని కాశీనగర్ పోచన్నపేట శివారు పరిధిలోని కూలీ రైతు నారదాసు శ్రీశైలం విద్యుత్‌షాక్‌కు గురై తీవ్రగాయాలయ్యాయి. పోలీసులకు ఇచ్చి ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... కాశీనగర్ గ్రామంలో గత నెల 25వ తేదీన ఉదయం వేళ 25హెచ్‌పీ ట్రాన్స్‌ఫార్మర్‌పై ఎక్స్‌పీస్ వైరు పోయినందున మోటర్లు నడవకపోవడంతో సంబంధిత జెఎల్ఎం, లైన్‌మెన్‌లకు బాధిత కూలి రైతు శ్రీశైలం, మరో రైతు కొమురయ్య ఫోన్ చేసినట్లు తెలిపారు. ఈవిషయంలో జెఎల్ఎం ఎల్సీ ఇప్పామని తెలుపడంతో కూలీ రైతు శ్రీశైలం ట్రాన్స్‌ఫర్మార్‌పైకి ఎక్కి ఎక్స్‌ఫీజ్ వైరు వేస్తున్న క్రమంలో ఎల్సీ ఆన్ చేయడంతో విద్యుత్‌సరఫరా కావడంతో విద్యుత్‌షాక్‌కు గురై పడిపోయాడు. పక్కనే ఉన్న రైతులు గమనించి ప్రమాదశాత్తు పడిపోయిన శ్రీశైలంను హైదరాబాద్‌లో మెరుగైన చికిత్స కోసం తరలించినట్లు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే శ్రీశైలం గాయాలపాలయ్యాడని శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎస్ఐ నవీన్‌కుమార్ నిర్లక్ష్యపు బాధ్యులపై కేసునమోదు చేసినట్లు తెలిపారు.

## ఉద్యోగం పోయిందని అత్మహత్యాయత్నం

బయ్యారం డిసెంబరు2(ప్రభాతవార్త:

మండలంలోని గౌరారం జిపిలో కాంట్రాక్ట్ పద్ధతిపై ఉద్యోగం చేస్తున్న వ్యక్తిని తొల గించడంతో మనస్థాపం చెంది పురుగుల మందు సేవించి అత్మహత్యాయత్నంకు పాల్పడ్డ సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది .వివరాలు ఇలా ఉన్నాయి .గౌరారాం గ్రామానికి చెందిన గుర్రం అనిల్‌కుమార్ అనారోగ్యానికి గురై నాలుగునెలలుగా జిపిలోని విదులకు రావడంలేదు. దీంతో సర్పంచ్ మరొకరిని నియమించి పనులు చేయిస్తున్నారు.శుక్రవారం అనిల్ కుమార్ జిపివద్ద కు వెళ్లి సర్పంచ్‌ను కలిసి తిరిగి తనను పనిలో పెట్టుకోవాలని కోరగా 4నెలలుగా నీవు రాక పోవడంతో అ స్థానంలో మరొకరికి అవకాశం కల్పించామని ఇప్పుడు ఎలా సాధ్యమవుతుందని, పెట్టుకోవడం కుదరదు అని చెప్పడంతో మనస్తాపానికి గురైన అనిల్ ఇంటికి వచ్చి పురుగు మందు సేవించగా కుటుంబ సభ్యులు వెంటనే మహబూబాబాద్ ఏరియా అస్పత్రికి తరలింగా వైద్యులు చికిత్స కొన సాగిస్తున్నారు.

## వయోజనులు విధిగా ఓటరుగా నమోదు చేసుకోవాలి

గార్ల, డిసెంబర్2 (ప్రభాతవార్త:

అర్హులైన వయోజనులు ప్రతి ఒక్కరు విధిగా రాజ్యాంగం కల్పి ంచిన వజ్రాయుధం లాంటి ఓటుహక్కులో భాగంగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరుగా నమోదు చేసుకోవాలని తహశీల్దార్ ఈ.రాము కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రఘుబాబు అధ్యక్షతన నిర్వహించిన ఓటరు నమోదు అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. 2023 జనవరి 31నాటికి 18సంవత్సరాలు నిండిన వయోజనులు ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకొని సహకరించాలని సూచించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యు.శ్రీనివాస్, అధ్యాపకులు డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, జోగ్యానాయక్, వేముల రవీందర్, గొడుగు సోమన్న, జి.రాంబాబు, తోట నాగేశ్వరావు, ఎ.ప్రసాదరావు, ఆనంద్‌కుమార్, లైబ్రేరియన్ రఘుబాబు, జి.సుజాత, పాల్గొన్నారు,

### అగ్ని ప్రమాధాల పట్ల
## విద్యార్థులకు అవగాహన

చెన్నారావుపేట, డిసెంబర్ 2, (ప్రభాతవార్త



ప్రమాధవశాత్తు జరిగే అగ్ని ప్రమాదాలు, నివారణ చర్యలపై స్థానిక కస్తూర్బాగాంధీ గురుకులంలో శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ మేరకు నర్సంపేటలోని అగ్నిమాపక కేంద్రం బాధ్యులు జైపాల్‌రెడ్డి, అక్బర్, మధుసుదన్, రాము, మిదున్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో పాఠశాలకు చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి, వాటిని ఎలా ఎదుర్కోవాలి వంటి అనేక విషయాలపైన విద్యార్థులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. పాఠశాల స్థాయి నుండి వీటిపై అవగాహన పెంచుకోవడం మంచిదన్నారు. ప్రమాధాలను నివారిస్తే ప్రాణ, ఆస్థి నష్టాలను కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు తేజస్విని, శాహీనా, మంజుల, రమ్య, సబిత, రాజ్యలక్ష్మి, సరస్వతి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం నాయకుని కుమారుడి పుట్టిన రోజు వేడుకల్లో కుసుమ సతీష్ బాబు

మామునూర్ (ప్రభాతవార్త డిసెంబర్



గ్రేటర్ వరంగల్ 17 వ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు కుసుమ రవీందర్ కుమారుడి మొదటి సంవత్సర పుట్టిన రోజు వేడుకలకు వరంగల్ తూర్పు బిజెపి ఎమ్మెల్యే కంటెస్టెంట్ కుసుమ సతీష్ బాబు హాజరై వారి అబ్బాయిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకుల కుటుంబ వేడుకల్లో పాల్గొని కుటుంబ సభ్యులను చేసుకోవడం రాజకియంగా వ్యక్తిగతంగా సంబంధాలు బలపడుతాయాని ఆత్మభిమానాలు మెరుగు పడుతాయిని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్కాల నియోజక వర్గ ఇంచార్జి పెసరు విజయ్ చందర్ రెడ్డి, బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆడప వెంకటేష్, పర్కాల సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్,, డివిజన్ అధ్యక్షుడు నవీన్ కుమార్, ముల్క ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు,

## మావోయిస్టులకు ఎటువంటి సహకారం చేయరాదు

కాటారం, డిసెంబర్ 02, (ప్రభాతవార్త



కాలం చెల్లిన సిద్ధాంతాలతో కొనసాగుతున్న మావోయిస్టులకు ప్రజలు సహకరించరాదని కాటారం సీఐ పి రంజిత్‌రావు అన్నారు. కాటారం గ్రామ పంచాయతి పరిధిలోని గంటగూడెంలో ఎస్ఐ శ్రీనివాస్, దాసరి సుధాకర్ ఆధ్వర్యంలో కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రంజిత్‌రావు మాట్లాడుతూ మావోయిస్టు సిద్ధాంతాలకు కాలం చెల్లిందని, వారి మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని, అలాంటి వారితో ప్రజలకు ఎటువంటి ప్రయోజనం ఉండదని అన్నారు. అటువంటి వారికి ఆశ్రయం కల్పించినా, వారితో సంబంధాలను కొనసాగించినా చట్టపరంగా ఇబ్బందులకు గురికావల్సి వస్తుందని అన్నారు. మావోయిస్టులు గ్రామంలో సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ కోరారు.




## కొట్టుకున్న కేసులో పలువురిపై కేసు నమోదు

చెనారావుపేట, డిసెంబర్ 2, (ప్రభాతవార్త

కొట్టుకున్న కేసుల్లో పలువురిపై కేసు నమోదైనట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. మండలంలోని జల్లితండాలో చలిమంట కాగుతున్న సమయంలో జరుపుల ప్రవీణ్, జరుపుల శోభన్‌ల కుటుంబాలు గొడవ పడ్డాయన్నారు. గ్రామ పెద్దల సమక్షంలో నచ్చచెప్పుతున్న ఆవేశంలో గొడవకు దిగారన్నారు. ఈ గొడవలో జరుపుల బుజ్జితో పాటు జరుపుల ప్రవీణ్‌కు గాయాలయ్యాయన్నారు. జరుపుల శోభన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జరుపుల ప్రవీణ్, రమేష్, వంశీ, అంబాలి, స్వరూపలపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. జరుపుల ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జరుపుల అనిల్, శోభన్, విజయ, సునిల్, బుజ్జి, భానులపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, డిసెంబర్ 2, (ప్రభాతవార్త



మండలంలోని లింగగిరి గ్రామంలో మృతుడి కుటుంబాన్ని మాలమహానాడు నాయకులు పరా మర్శించారు. గ్రామానికి చెందిన మాల మహానాడు కుల పెద్ద కనుకుల శ్రీను తండ్రి, కనుకుల పెద్ద నర్సయ్య శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సాదు నర్సింగ రావు, జిల్లా కార్యదర్శి కూనమల్ల కమలాకర్‌లు గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు, కనుకుల వీణు, కడగండ్ల అశోక్‌రావు, మండల అధ్యక్షుడు కడగండ్ల యాకయ్య, కనుకుల అనిల్, కనుకుల బాబు, కనక రాజు పాల్గొన్నారు.

### ఎబివిపి మహాసభల
## గోడప్రతుల ఆవిష్కరణ

వరంగల్ (ప్రభాతవార్త డిసెంబర్



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ మహానగర పాలక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9,10,11న జగిత్యాలలో జరిగే 41వ రాష్ట్ర మహాసభల గోడ పోస్టర్లను మహానగర కార్యదర్శి ఆరెపల్లి సుజిత్ అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా సుజిత్ మాట్లాడుతూ విద్యార్థులను జాతీయవాదులుగా తీర్చిదిద్దే ఏకైక స్టూడెంట్ ఆర్గనైజేషన్ సంస్థ ఎబివిపి అని అన్నారు. ఈ మహాసలకు ఉమ్మడి జిల్లాల నుండి విద్యార్థులు హాజరై మహాసభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కన్వీనర్ దేరంగుల గణేశ్, సికెఎం జోనల్ ఇంచార్జి తాళ్లపెల్లి అరుణ్, సిద్ధు, సంతోష్, ప్రియ, సంతోషి,పాల్గొన్నారు.

## చిందు యక్షగాన కళాకారుడు మృతి

రేగొండ, డిసెంబర్ 02, (ప్రభాతవార్త



చిందు యక్షగాన కళాకారుడు గడ్డం బొందయ్య గుండెపోటుతో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. సింధు యక్షగానంలో ఎన్నో నాటకాలను వేసిన బొందయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీ రామారావుతో అనేక సినిమాలలో నటించినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆయన మృతి పట్ల పలువురు కళాకారులు ప్రగాడ సానుభూతిని ప్రకటించి నివాళులు అర్పించారు.

పరకాల వార్త

# విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలి

## -ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి

*రాయపర్తి, డిసెంబర్ 2, ప్రభాతవార్త*

విద్యార్థులు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈసీజీ ఎథికల్ కెరీర్ గైడెన్స్ ప్రాజెక్టు అవగాహన శిక్షణ తరగతులలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించే వ్యక్తిత్వ వికాస తరగతులు ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలని అన్నారు. రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీజీ వ్యవస్థాపకులు శివప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ జయకుమారి, ఈసీజీ ట్రైనర్ దిలీప్, అధ్యాపకులు ప్రభాకర్, రాజిరెడ్డి, రాజు, నవీన్ కుమార్, శ్రీనివాస్, నాగరాజు, సుధాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ సమర్పిట్ పోస్టర్ ఆవిష్కరించిన పర్వతగిరి ఎస్ఐ

*పర్వతగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త*




వ్యక్తిత్వ వికాస తరగతులతో దూసుకుపోతున్న సమర్పిట్ ఆర్గనైజషన్, ఇప్పుడు మిషన్ సమర్పిట్ అనే కార్యక్రమంతో విద్యార్థుల ముందుకు రానుంది. ఇందులో భాగ ంగా సమర్పిట్ ఆర్గనైజషన్ టీం మొత్తం కూడా 50 రోజులు పూర్తిగా విద్యార్థులతోనే ఉండబోతుందిఅని ఆర్గనైజషన్ డైరెక్టర్ రణధీర్ మేకిరి తెలిపారు. మిషన్ సమర్పిట్ కార్యక్రమానికి తన సహకారం ఎల్లప్పుడు ఉంటుంది అని తెలిపిన ఎస్ఐ దేవేందర్, తన చేతులతో కార్యక్రమ పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనంతారం గ్రామ సర్పంచ్ తౌటి దేవేందర్, పేర్వారం రతన్, మేకిరి కిషన్, టీం సభ్యులు మేకిరి అఖిల్ నంద, ఇస్లావత్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందించిన జడ్పీటీసీ బానోత్ సింగ్లాల్ సమస్య పరిష్కారం

*పర్వతగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త*



పర్వతగిరి మోడల్ స్కూల్ మధ్యాహ్న భోజనం తినకుండా నిరసన చేపట్టిన విద్యార్థినిల సమస్య తెలుసుకొని మోడల్ స్కూల్‌ని సందర్శించి విద్యార్థినిలతో మమేకం అయ్యి వారి సమస్యలను, వసతులను అడిగి తెలుసుకొని వెంటనే నిర్లక్ష్యం వహించిన వార్డెన్, సిబ్బందిని సస్పెండ్ చేయాలని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులతో మాట్లాడారు. ఇంకొకసారి ఇది పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్శనలో ఎంపీపీ కమలపంతులు, వైస్ ఎంపీపీ రాజేశ్వర్ రావు, జడ్పీ కో ఆప్షన్ సర్వర్, ఎంఆర్వో కోమి, ఎస్ఐ దేవేందర్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వార్డెన్ వర్కర్లను వెంటనే సస్పెండ్ చేయాలి

*పర్వతగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా పర్వతగిరి మోడల్ స్కూల్‌లో పురుగుల అన్నం పెట్టి స్టూడెంట్‌లను ఇబ్బందులు పెడుతున్న వార్డెన్, వర్కర్లను వెంటనే సస్పెండ్ చేయాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి గారి సొంత మండల కేంద్రంలో స్టూడెంట్ల పరిస్థితి ఇలా ఉందంటే విచారకరమన్నారు. వార్డెన్, వర్కర్లు ఆడపిల్లలని చూడకుండా బూతు మాటలు తిట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్లో స్టూడెంట్‌లకు వాష్ రూములు తాగునీరు సౌకర్యం కల్పించాలని కోరారు. హాస్టల్ సిబ్బందిపై జిల్లా ఆఫీసర్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కందికట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తెరాస నాయకులు

*రాయపర్తి, డిసెంబర్ 2, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని జగన్నాధపల్లి గ్రామానికి చెందిన తెరాస పార్టీ సీనియర్ నాయకుడు బద్దం చిన్న యాకుబ్ రెడ్డి అనారోగ్యంతో మరణించగా శుక్రవారం వారి దశ దిన కర్మలో తెరాస నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, తెరాస పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్, కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, బద్దం రంగా రెడ్డి, స్థానిక సర్పంచ్ గుడెల్లి శ్రీలత శ్రీనివాస్, ఎంపీటీసీ నార్లపురం రాజు, వివిధ గ్రామాల సర్పంచులు దేదావత్ కమలవెంకన్న, కందికట్ల స్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ పార్టీ అధ్యక్షుడు అనంతుల కృష్ణ రెడ్డి, జగన్, దేవావత్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విలువల పుస్తకాల పంపిణీ




*రాయపర్తి, డిసెంబర్ 2, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ నాయకులు బిల్లా సుభాష్ రెడ్డి, అల్లాడి సతీష్ విద్యార్థులకు అవసరమైన నైతిక విలువలు బోధనకు సంబంధించిన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అజ్మీరా ఉమాదేవి మాట్లాడుతూ భవిష్యత్తులో సమాజంలో మంచి పౌరులుగా ఎదగడానికి ఈ పుస్తకాలు పనికి వస్తాయనీ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు రావుల భాస్కరరావు ప్రవీణ్ రెడ్డి 60 రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమం జరుపుతారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శివపురం వీరభద్ర శర్మ రోజా రాణి, నవమని గాండ్ల మమత ఉమా శోభ తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్ళి మత్స్యకారుడు మృతి

*రాయపర్తి, డిసెంబర్ 2, ప్రభాతవార్త*



చేపల వేటకు వెళ్ళి మత్స్యకార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మైలారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన కథనం ప్రకారం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన మత్స్యకారుడు బాధ శ్రీను శుక్రవారం మైలారం బతకమ్మకుంట చెరువులో మత్స్యకారులతో కలిసి చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. తోటి మత్స్యకారులు చెరువులో గాలించి మృతదేహాన్ని బయటకు తీశారు. సంఘటన స్థలాన్ని ఎ ంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ సందర్శించారు. మృతునికి భార్య కుమారుడు ఉన్నట్లు సమాచారం.

# కార్మిక చట్టాలను సవరిస్తే ప్రతిఘటన తప్పదు

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*




కార్మిక చట్టాలను సవరిస్తే ప్రతిఘటన తప్పదని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని, కార్పోరేట్ శక్తుల నుంచి ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని, ఈ చట్టాలను నాలుగు కోడ్‌లుగా యాజమాన్యాలకు అనుకూలంగా మార్చే చర్యలకు పాల్పడుతోందన్నారు. దేశ ప్రజలకు, రైతాంగానికి గుదిబండలా విద్యుత్ సవరణ బిల్లు తీసుకొచ్చిందని, దీన్ని ఉపసంహరించుకునే వరకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని, కార్మికులకు, ఉద్యోగులకు నష్టదాయకంగా ఉన్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణ, బండి నాగేశ్వరరావు, గెద్దాడు నగేష్, మాతంగి లింగయ్య, లక్ష్మీనారాయణ, రమణయ్య, సీఐటీయూ నుంచి బ్రహ్మచారీ, వీరన్న, రాజారావు, జలీల్‌పాషా పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన టీవీవీపీ కమిషనర్

*కొత్తగూడెం, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*



కలెక్టర్ అనుదీప్ ప్రత్యేక చొరవతో డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు ఆమరుమూల ప్రాంతమైన చర్ల, అశ్వారావుపేట, ఇల్లెందు, బూర్గంపాడు, మణుగూరు ఆస్పత్రుల్లో మొత్తం 37 మంది డాక్టర్లను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. డీసీహెచ్ఎస్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయా నియోజకవర్గ శాసనసభ్యులను సమన్వయం చేసుకుంటూ కలెక్టర్ సూచనలతో అన్ని ఆస్పత్రుల్లో ఆపరేషన్ థియేటర్లు ప్రారంభించడంతో పాటు 9 మంది ప్రసూతి వైద్యులను నియమించారు. ఆయా వైద్యశాలల పురోగతి పట్ల కమిషనర్ అజయ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం జరిగిన జూమ్ సమావేశంలో కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. కాగా ఈ ప్రక్రియ కేవలం మూడు నెలల్లోపు పూర్తి చేయడం విశేషమని అన్నారు.

# ఉరేసుకొని మైనర్ బాలుడు ఆత్మహత్య

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:*

ఉరేసుకొని మైనర్ బాలుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని డ్రైవర్స్ కాలనీలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... డ్రైవర్స్ కాలనీకి చెందిన శ్యాం (16) అనే మైనర్ బాలుడు ఫోనర్‌లో గేమింగ్‌కు అలవాటు పడ్డాడు. దీంతోపాటు అతని మానసిక పరిస్థితి సరిగా లేకపోవడం వల్లనే తాను ఆత్మహత్య చేసుకుంటున్నాని, తన చావుకు ఎవరు కారణం కాదంటూ సూసైడ్ నోట్ రాసి మరి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# శ్రీరామ్ విజయోత్సవ యాత్రకు మంత్రిని ఆహ్వానించిన ఇస్కాన్ ప్రతినిధులు

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ

సర్వేజన సుఖినోభవంతు అనే లోకహితంతో ప్రతి జిల్లాలో 45 రోజుల పాటు ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన శ్రీరామ్ విజయోత్సవ యాత్రకు ఈ నెల 7వ తేదీన పాలకుర్తిలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని ఇస్కాన్ (ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్ నెస్) ప్రతినిధులు శుక్రవారం రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని హైదరాబాద్ మంత్రి నివాసంలో కలిసి ఆహ్వానించారు. ఈ నెల 4వ తేదీన ఈ యాత్ర ప్రారంభోత్సవానికి శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి శంషాబాద్ వద్ద హారతి



ఇస్తారని, రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి హరీష్ రావు యాత్రను హైదరాబాద్‌లోని హైదర్‌నగర్ నుంచి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. పాలకుర్తి ఈ యాత్ర 7వ తేదీన చేరుతుందని, 8వ తేదీ వరకు యాత్ర కార్య క్రమాలుంటాయని, ఈ కార్యక్రమానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా వ్యవరించాలని కోరారు. ఇస్కాన్ వారి శ్రీరామ్ విజయోత్సవ యాత్ర రోజు కచ్చితంగా పాలకుర్తిలో ఉండి, స్వామి వారి ఆశీస్సులు తీసుకుంటానని, పాలకుర్తి ప్రజల శ్రేయస్సు కోసం జరిపే కార్యక్రమాలలో తన వంతు పాత్ర పోషిస్తానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.




## మంత్రిని కలిసిన నూతన పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ



వరంగల్ పోలీస్ కమిషనర్‌గా నూతనంగా నియామకమైన ఏవి రంగనాథ్ శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి రంగనాథ్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. బాగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

## ఎంఆర్వో, ఆర్డీవో నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చల్లా

### పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ



పరకాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ఎంఆర్వో, ఆర్డీవో భవన నిర్మాణ పనులను శుక్రవారం ఉదయం స్థానిక సభ్యులు చల్లా ధర్మారెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో అధికారులు కలిసి పరిశీలించారు. నిర్మాణ పనులు మరింత త్వరగా పూర్తి చేయాలని, ఆవిధంగా ప్రణాళికతో పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సంక్రాంతి పండుగ లోగా భవన నిర్మాణం పూర్తి కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, కౌన్సిలర్లు, ఆర్డీవో రాము, తహసీల్దార్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ



హైదరాబాద్, నాగోల్‌లోని స్వాగత్ గ్రాండ్ హోటల్లో వరంగల్ డి.ఆర్.డి.ఏ అధికారి నడిపెల్లి అంజనీ సుధాకర్ రావు కూతురు వివాహానికి హాజరై వధూవరులు సాత్విక-హరినాథ్ లకు వివాహ్ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు. మంత్రితో పాటు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌కు అభినందనలు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 2 (ప్రభాతవార్త :



కేయూలోని మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రొ.ఎం.సదానందం కు శుక్రవారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘంనుంచి అభినందనలు తెలియచేస్తున్న కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోద్, ఆర్డిప్రసాద్, తూర్పాటి వెంకటేశ్, డాక్టర్ కృష్ణయ్య, డాక్టర్ సిహెచ్.రాజ్‌కుమార్, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ మధుకర్‌రావు, జరుపులా చందులాల్, వాణిశ్రీ, శ్రీజ, స్వప్న, యశస్విని, సాహితి, కిరణ్, జి.కిషన్, దేవేందర్, వైష్ణవి, తరుణ్, లక్ష్మణ్‌నాయక్, సిద్ధార్థ, రంజిత్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్

ములుగు టౌన్, డిసెంబర్ 02, ప్రభాతవార్త

తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులుగా అన్నవరం రవికాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్‌లో జిల్లా కార్యవర్గ కమిటీ ఎన్నికలు జరుగగా పరిశీలకులుగా టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అసోసియేట్ రవిచంద్ర హాజరై ఎన్నికల నిర్వహణను పరిశీలించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంకిడి రవి, సహాధ్యక్షుడిగా వనపాకల దిలీప్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తిరుపతి, ట్రెజరర్‌గా నయీముద్దీన్, కార్యవర్గ సభ్యులుగా వినాయక్, తిరుపతయ్య, కిశోర్ ములుగు జిల్లా నుండి రాష్ట్ర కమిటీ సభ్యులుగా రాజేష్ కుమార్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 2 (ప్రభాతవార్త :



కేయూ వసతి గృహాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావుతో చర్చలు జరిపిన కేయూ విద్యార్థి సంఘాలు లేవనెత్తిన పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. పోతన హాస్టల్‌లో ఉన్న విద్యార్థులను యధావిధిగా కొనసాగించాలని, అధికారులకు చిత్తశుద్ధి ఉంటే ప్రతి హాస్టల్‌లో కనీస సౌకర్యాల మీద దృష్టిపెట్టాలని, విద్యార్థులతో దురుసుగా ప్రవర్తిస్తున్న జేడీలను తొలగించి రెగ్యులర్ వారిని నియమించాలని, యూనివర్శిటీలో నాన్‌టీచింగ్ కి కేటాయించిన క్వాటర్స్‌ని విద్యార్థులకు ఇవ్వాలని, నూతన పీజీ బాయ్స్ హాస్టల్‌ను గర్ల్స్‌కు కేటాయించి చుట్టు ప్రహరీలేదా ఫెన్సింగ్ నిర్మించాలని, విద్యార్థులను బెదిరింపులకు గురిచేయకూడదన్నారు. యూనివర్శిటీలో విద్యార్థి వ్యతిరేక విధానాలకు ఒప్పంద అధ్యాపకుల తీరు మార్చుకోకపోతే విద్యార్థులే తగిన బుద్ధి చెబుతామన్నారు. వివిధ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పోతన హాస్టల్ సందర్శించి అనంతరం రిజిస్ట్రార్‌ను కలిసి విద్యార్థుల సమస్యలు 48గంటల్లో పరిష్కరించాలని లేదంటి యూనివర్శిటీ బంద్‌కు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతియాదవ్, రాజునాయక్, మంద భాస్కర్, వడ్డేపల్లి మధు, నరసింహారావు, ప్రశాంత్, బొట్ల మనోహర్, వినోద్, పవన్‌కల్యాణ్, గణేష్, హథీరాం, శివనాస్తిక్, రమేష్, సతీష్, రాకేష్, సంపత్ విద్యార్థిసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ములుగు బస్టాండ్‌లో మరుగుదొడ్లు మూసివేత

### - ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమిదే
### - అవస్థలు ఎదుర్కొంటున్న ప్రయాణికులు
### - కనీస సౌకర్యాల పట్ల పట్టింపులేని అధికారులు

ములుగు టౌన్, డిసెంబర్ 02, ప్రభాతవార్త

ఆర్టీసీ ప్రయాణికులకు సకల సౌకర్యాలు కల్పించి ఆర్టీసి సంస్థ అభివృద్ధికి పాటుపడాల్సిన వరంగల్ టు డిపో మేనేజర్ నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని చెప్పవచ్చు. వివరాల్లోకి వెళితే ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లోని మరుగుదొడ్లను మూసివేయగా అవస్థలకు గురవుతున్న ప్రయాణికులు అధికారుల నిర్లక్ష్యానికి ఇదే తార్కాణమని విమర్శల వర్షం గుప్పిస్తున్నారు. తక్షణమే సెప్టిక్ ట్యాంక్‌ను ఖాళీ చేయించి మరుగుదొడ్ల వసతిని ప్రయాణికులకు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు. సెప్టిక్ ట్యాంక్ నిండినట్లుగా అధికారుల దృష్టికి పోయినప్పుడే తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఇప్పటి వరకు కూడా సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్




విషయంలో జాప్యం చేయడం డీఎంకు తగదనే మాటలు ఆర్టీసీ సిబ్బంది చర్చించు కోవడం, ప్రయాణికులు అగ్రహానికి గురికావడం జరుగుతుంది. తక్షణమే స్పందించకపోతే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటారన్న విషయాన్ని ఆర్టీసి అధికారులు గుర్తించాలి.




## క్రీడలు స్నేహ సంబంధాలకు దోహదం



**నల్లబెల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

క్రీడలతో స్నేహ సంబంధాలు దోహదపడటంతో పాటు సంపూర్ణ ఆరోగ్యానికి కారణం అవుతాయని ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గత మూడు రోజులుగా కాలోజి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షిటిల్ బ్యాట్మింటన్ పోటీలు జరిగి గురువారం రాత్రి ముగిశాయి. అనంతరం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు పప్పు మనోజ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె సూచించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానంతో పాటు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పట్టణ కమిటీ అధ్యక్షుడు పాండవుల రాంబాబు, వార్డు సభ్యుడు పెండ్యాల మహేందర్, వ్యాపార సంఘం సభ్యుడు కోటగిరి నారాయణ, యూత్ కార్యదర్శి బొడిగె వంశీ, సభ్యులు తరుణ్, ఉదయ్, సుభాష్, బన్ని, రామ్‌చరణ్, స్థానికులు,కోటగిరి రంజిత్, న్యాయ నిర్ణేత తిరుపతి, షటిల్ బ్యాట్మింటన్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నల్లబెల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

మండలంలోని నారక్క పేట గ్రామంలో శుక్రవారం ఐకేపి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ వక్కల మల్లక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రా లలోనే పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరగడంతో పాటు మద్దతు ధర లభిస్తుందని ఈ అవకాశాన్ని అన్నదాతలు సద్వినియోగ పర్చుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి ఓదెల లక్ష్మిరవి, మథం థెరిస్సా మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఊట్కురి భాగ్యలక్ష్మి, వెలుగు ఏపిఎం సునిత, ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ చెన్నమల్ల నర్స య్య, వీవో సభ్యులు, నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లను బీసీలో చేర్చడం సరికాదు




**నర్సంపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

ముదిరాజ్‌లను బీసీలో చేర్చడం సరికాదని బీసీఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి డా.బయ్య సాంబ మూర్తి అన్నారు. నర్సంపేటలో ప్రజ్ఞ జూనియర్ కాలేజి ఆవరణంలో బీసీఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వరనంయలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీఏలో ముదిరాజ్ కులస్తులను చేర్చేందుకు ప్రయత్నిస్తున్నందున ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీసీ ఏ కులాల సంఘ సభ్యులందరు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ ముదిరాజ్‌లు సంఖ్యాపలంగా ఆర్థికపరంగా బలంగా ఉన్నారని బీసీలో 57 కులాలకి అన్యాయం జరుగుతుందని దాని వల్ల అణగారిన వర్గాలైన బీసీఏ కులాలు వీదిన పడే ప్రమాదం ఉందని అభిప్రాయ పడ్డారు. ముదిరాజ్‌లు బీసీఏలో కలిపేందుకు ప్రయత్నిస్తే 67 కులాలు సంఘటితమై ఉద్యమాలు చేసేందుకు వెనకాడరని దీనికి ఒక కార్యచరణం రూపొందిస్తామని తద్వారా ప్రబుత్వం చేసే ఈ ప్రయత్నాలను నిలువరింపచేసేందుకు ఎలాంటి ఉద్యమమైన చేయడానికి ఈ 67 కులాలు ఏకమై పోరాడుతాయన్నారు.

## ఇంటింటా సర్వే చేయాలి



**దుగ్గొండి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

భారత ఎన్నికల సంఘం సూచించిన 9 నియమాలను పాటించాలని స్థానిక తహసీల్దార్ సంపత్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం బీఎల్‌వోలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓటరు నమోదు చేర్పుల మార్పులు రిజిస్టర్‌ను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. భారత ఎన్నికల సంఘం సూచించిన నియమాలకు అనుగుణంగా ఓటరు నమోదు కార్యక్రమం ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఉదయం 9గంటల నుండి సాయ ంత్రం ఐదు గంటల వరకు బిఎల్‌ఓలు ఓటరు నమోదుపై ప్రజలకు అవగా హన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ తపజుల్ హుస్సేన్, ఆర్‌ఐ ఆనందకుమార్, ఏఎస్‌వో పవన్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ బాలాజీ, జూనియర్ అసిస్టెంట్ రాజు, వీఆర్‌ఏలు సుద్దుపెల్లి రాజు, రవీందర్, గై నాగరాజు, సారంగం, రాజు, సదానందం, మురళి, రజిత, మంజుల, రాదిక, కుమారస్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులపై జాగ్రత్తలు పాటించాలి



**దుగ్గొండి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ భరత్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మనం ఆరోగ్య వంతంగా ఉంటేనే చదువుపై దృష్టి పెట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్, ఏఎన్ఎం విజయలక్ష్మి, కోమల, మౌనిక ప్రభాకర్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిపుల రద్దుతో విద్యార్థులు చదువులకు దూరం




**నర్సంపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

విద్యార్థుల స్కాలర్షిప్ రద్దు వల్ల పేద విద్యార్థులు తమ చదువులకు దూరం అవుతున్నారని కేంద్ర తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగాల రాగసుధ డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఏఐఎఫ్‌డిబ్ల్యూ) డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జన్ను జమున అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ ఆర్థిక సంవత్సరం నుండి 8వ తరగతి లోపు ఎస్సీ ఎస్టీ, మైనార్టీ, ఈబీసీ పేద విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిపులను ఇవ్వ బోమని కేంద్ర బీజేపి ప్రభుత్వం ప్రకటించడం సరైంది కాదని తక్షణమే ఈ ప్రకటనను వెనక్కి తోసుకోవాలని పేద విద్యార్థులకు ఇస్తున్న స్కా లర్‌షిప్‌లు వారి చదువులకు ఎంతో కొంత ఉప శమనంగా ఉంటుందని ప్రస్తుతం ఉచిత నిర్బంధ విద్యను సాకుగా చూపి కేవలం 9, 10 తరగతుల విద్యార్థులకే ఈ స్కాల ర్‌షిపులను పరిమితం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని, దీని వల్ల ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థులు చదువులకు దూరమై డ్రాపౌట్ పెరిగే ప్రమాదముంద న్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగుల శాఖకు స్వయం ప్రతిపత్తి కల్పించడం హర్షణీయం

**చెన్నారావుపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

వికలాంగుల సంక్షేమ శాఖకు ప్రభుత్వం స్వయం ప్రతిపత్తి కల్పించడం హర్షనీయమని తెలంగాణ వికలాంగుల రాష్ట్ర కన్వీనర్ జెఎసి మీడియా కోఆర్డినేటర్ పల్లకొండ కుమారస్వామి అన్నారు. ఇప్పటి వరకు ఈ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖలో విలీనమై ఉండేదన్నారు. అలాంటి శాఖను మరింత భలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ ప్రత్యేక జీవో జారి చేసిందన్నారు. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ వాసుదేవారెడ్డిలకు తాము కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక టిఆర్ఎస్ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రభుత్వం వినియోగించుకోవాలన్నారు.

## విద్యార్థుల సామార్థ్యాన్ని పెంపొందించాలి



**దుగ్గొండి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

విద్యార్థుల సామార్థ్యాన్ని పెంపొందించాలని నోడల్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని మందపల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధన పద్దతులను బోధన సామాగ్రిని పిల్లల సామార్థ్యాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మౌళిక బాష గణిత సామర్ధ్యాలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలు చేసిందన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కర్నకంటి రాంమూర్తి, సిఆర్‌పి శోభన్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో మండల పూజ మహోత్సవ కార్యక్రమం



**నర్సంపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

అయ్యప్ప కోరి తీసుకోచ్చిన అన్నదాతలు నర్సంపేట పట్టణం యందు ధర్మ శాస్త్ర దేవాలయము ఆవరణలో సేవా ట్రస్ట్ చారిటబుల్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్య ంలో మండల పూజ మహత్సవ కార్య నిర్వహణలో 17వ రోజు పురస్కరించుకొని అన్న దాతలుగా మంచోజు కళ్యాణ రాముదు వస ంత, ఉమాశంకర్ ఇండస్ట్రీస్ రాజంపేట కోమండ్ల భూపాల్ రావు, మాదాసి వెంకటేశ్వర్లు, మోతె రవిసరిత, లక్ష్మి మోడరన్ రైస్‌మిల్ గన్నేపల్లి కృష్ణమూర్తి, వేంశెట్టి శ్రీనివాస్,కాకతీయ గురుకులం రుద్రగూడెం ఎం కమలాకర్ రావు ప్రతాపని శ్రీకాంత్ స్వాతి ప్రతాపని సంతోష్ శ్వేత,పబ్బ సుదర్శన్ పుష్ప దంపతులు ఆలయ చైర్మన్ మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి శిరస్సుపై స్వామి వారి నైవెద్యం తీసుకురాగా స్వామి వారికి పదినిమిట్టాంబడి ఒకటో మెట్టు శరణో అయ్యప్ప అంటూ 18 మెట్టు శరణు వరకు జ్యోతులు వెలిగిస్తూ మాలదల స్వాము లకు భక్తులకి అన్నదానం చేయడ ం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదారపు చ ంద్రశేకర్ గుప్తా, శ్రీరం ఈశ్వరయ్య, బాల్నె సర్వేషం, శంకరయ్య, లక్ష్మీనారాయణ,వేణుగోపాల్ గుప్తా, రవీందర్, కపీల్ స్వామి, వేణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రూ.1000 కోట్లతో రైతు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి డిమాండ్**

కన్నాయిగూడెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త : తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రైతుల కోసం ఆరాటం, రైతుల కోసం పోరాటం, రైతు హక్కుల సాధన సమితి గౌరవ అధ్యక్షులు కొమ్ము ప్రేమ సాగర్ యాదవ్, అధ్యక్షులు జి. బాలు, రాష్ట్ర ప్రధాన సలహాదారుడు స్నేహం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దేవులపల్లి సతీష్‌ని ములుగు జిల్లా అధ్యక్షునిగా, నియోజకవర్గ ఇంచార్జీగా జాటోతు జగరాం నాయక్ లను రాష్ట్ర సదస్సుకు ఎన్నుకోవడం జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 800 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలకు అవసరమైన రుణాలు అందజేయాలని పంటలకు అవసరమైన ఎరువులు అందించాలని ఈ సమావేశంలో డిమాండ్ చేశారు. అలాగే ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేస్తున్న రైతుల సంక్షేమం కోసం రైతు కార్పోరేషన్ ఏరా ్పటు చేయాలన్నారు. గోదాములు ఏర్పాటు చేయాలని, ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయాలని, లాభదాయకమైన పంటలకు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు రఘుపతి యాదవ్, గుర్రం నరసింహులు, మధుసూదన్, కవిత రెడ్డి, గంగాదేవి, మంజూల రెడ్డి, మల్లిక, యాదగిరిగౌడ్, నర్సింగ్ ముదిరాజ్, పండు గౌడ్ తదితరులు



## తెలంగాణలో రాబోయేది బిజెపి పాలనే

**కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి**

**గిరిజన మోర్చ అధికార ప్రతినిధి తాటి కృష్ణ**

వెంకటాపూర్, డిసెంబర్ 2, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి పాలనేనని బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ అన్నారు. మండలంలోని రామప్ప దేవాలయం పరిసరంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అధ్యక్షతన జరిగింది. జాతీయ నాయకులు జేపీ నడ్డా జన్మదినం సందర్భంగా సమావేశంలో ముందుగా కేక్ కట్ చేశారు. అనంతరం తాటి కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ పాలన ప్రపంచానికి ఆదర్శంగా మారిందని అన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని, దీనికోసం బూత్ కమిటీ స్థాయి నుండి ప్రతి ఒక్కరు సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ కుటుంబ పాలనలో ప్రజలు విసిగిపోయారని, అవినీతి, అక్రమాలు తప్పా కేసిఆర్ చేసిందేమి లేదని అన్నారు. కేసిఆర్ అసమర్ధ పాలనను ప్రజల్లోకి తీసుకుపోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిజెపి ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి గౌడ్, యువ మోర్చా మండల అధ్యక్షులు గంగుల రాజ్ కుమార్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు బెల్లంకొండ వినోద్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రంజిత్, నాయకులు పైడాకుల మల్లేష్, పత్తి నాగేశ్వర్ రావు, కొత్త వీరస్వామి, బంటు మొగిలి, మోత్కూర్ బిక్షపతి, తక్కళ్లపల్లి సుమన్ రావు, ఓడెల రాజేందర్, కాసర్ల సురేష్, ప్రేమ్ సింగ్, దర్శనం, పల్లెర్ల సతీష్, సునీల్, తంగళ్లపల్లి శ్రీధర్, తోట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్ఎల్ఎన్ టాస్క్ ఫోర్స్ కమిటీలను రద్దు చేయాలి

**పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి**

**డిటిఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షుడు గన్ రెడ్డి**

ములుగు, డిసెంబర్ 2, ప్రభాతవార్త : ఎఫ్ఎల్ఎన్ పై టాస్క్ ఫోర్స్ కమిటీల నియామకాన్ని వెంటనే రద్దు చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు గన్ రెడ్డి ప్రభుతా ్వన్ని డిమాండ్ చేశారు. డిటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు డీఈఓ కార్యాలయం ముందు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలల్లో అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం పర్యవేక్షణకై నియమిస్తున ్న జిల్లా అకడమిక్ టాస్క్ పోర్స్ కమిటీలను రద్దు చేయాలని శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ విజయవంతం కావాలంటే ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక గదితో పాటు ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని ఆయన తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పర్యవేక్షణ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయాలని, పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, సర్వీస్ వర్కర్స్‌ను నియమించాలని ఆయన అన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో ఉపాధ్యాయులు యాసిన్, మమత, కృష్ణ కుమారి, రవీందర్, ప్రేమలత, పాల్గొన్నారు.



## డిసెంబర్ 19న చలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ

**పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి**

**ఎమ్మార్పీఎస్‌టిఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య**

ములుగు, డిసెంబర్ 2, ప్రభాతవార్త : పార్లమెంట్ నూతన భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని ఎమ్మార్పీఎస్‌టిఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత ్వం మోసాలను ఎండగట్టేందుకు ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం డిసెంబర్ 19 చలో ఢిల్లీ కార్యక్రమం చలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా మాదిగలు తమ న్యాయపరమైన హక్కుల కోసం పోరాటం చేస్తుంటే కాంగ్రెస్, బిజెపి కేంద్ర ప్రభుత ్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. డిసెంబర్ 19 చలో ఢిల్లీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని నిరసన వ్యక్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణలో మాదిగ జనాభా ప్రాతిపదికన 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జేరుపోతుల పైడి, నాగరాజు, శ్యాం బాబు, పుట్ల మోహన్, నాగార్జున, స్వామి, జగదీశ్వర్, రాజు, నక్క కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగాల నియామకాలు చేపట్టాలని తహసీల్దార్‌కు వినతి

వెంకటాపూర్, డిసెంబర్ 2, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్లకు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బిజెవైఎం మండల అధ్యక్షులు గంగుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నాయకులు వెంకటాపూర్ తహసీల్దార్ మంజులకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చ అధికార ప్రతినిధి తాటి కృష్ణ, జిల్లా కన్వీనర్ బలరాం, మండల అధ్యక్షులు భూక ్య జవహర్‌లాల్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రంజిత్, మండల ఉపాధ్యక్షుడు దేవెందర్, సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి, సుమన్ రావు, పైడాకుల మల్లేశ్, వినోద్, సంతోష్, సునిల్, మహేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా కేంద్రాల్లో సర్వాయి పాపన్న విగ్రహాలను ఏర్పాటు చేయాలి

ములుగు టౌన్, డిసెంబర్ 02, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను తక్షణమే ఏర్పాటు చేసి, పాఠ్య పుస్తకాల్లో పొందు పరచాలని



కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రవిగౌడ్ ఈ సందర్భంగా సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు కోసం ఆదేశాలు జారీ చేయగా ముఖ్యమంత్రికి, ఎక్సైజ్‌శాఖ మంత్రికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రికి, బీసీ ప్రిన్సిపల్ సెక్రటరీ, కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుండెబోయిన శ్రీహరి, సుద్దాల రాము, వీరగోని రాజు, చెరుకు నందయ్య, గుండెబోయిన శ్రీనివాస్, భాస్కర్, గట్టు కర్ణాకర్, కోలా అశోక్, కోలా రవి, గునిగంటి రవి, తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ పాలన అంతమే లక్ష్యం

**-రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసిఆర్**

**-బూటకపు వాగ్దానాలతో పబ్బం గడపడం**

**-దగాకోర్ తెరాసకు గుణపాఠం తప్పదు**

**-బీజేపీ అధికారంలోకి వస్తే పల్లెప్రగతి**

**-మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ తక్కెళ్ళపల్లి దేవేందర్‌రావు పిలుపు**

తాడ్వాయి, ప్రభాతవార్త : ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కేసిఆర్ పాలన కుటుంబపాలన అయ్యిందని, దానికి చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని, బీజేపీ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ తక్కెళ్ళపల్లి దేవేందర్‌రావు అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లెల రాంబాబు ఆధ్వర్యంలో కార్యవర్గ ముఖ్యసమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబపాలనను అంతం చేయాలంటే జనతా పార్టీ కార్యకర్తలు సైనికుల వలే పనిచేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అవినీతి మయం అయ్యిందని, ప్రజల మీద అధిక పన్నుల భారం మోపిందని అన్నారు. రైతులకు భరోసా ఇచ్చినట్లే ఇచ్చి లక్షరూపాయల రుణమాఫీ చేస్తానని చెప్పి నేటి వరకు చేయలేదని అన్నారు. అబదాలతో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ పరిపాలన చేస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రజలు బిజేపీ పార్టీవైపు చూస్తున్నారని, అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. గ్రామాలను సమస్యలమయం చేశారని, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వచ్చినట్లు అయితే నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి నరేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హనుమంతారెడ్డి, బిజేవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు గొప్ప స్వామి, మండల ఉపాధ్యక్షులు సిద్దబోయిన పాపారావు, ఆలం శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొర్నిపల్లి సేనాపతి, పాయం నవీన్, తాడ్వాయి బూత్ కమిటీ అధ్యక్షులు ఆళ్ల నవీన్, గిరిజన మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొప్పుల సుధాకర్, రాధారపు కిరణ్, నార్లాపురం బూత్ కమిటీ అధ్యక్షులు జజ్జరి కోటేశ్వరరావు, కాయం రవి, మొక్క లక్ష్మణ్, మల్లెల మనోహర్, 30 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



# కలెక్టర్ గారు కరుణించండి

### మా భూ సమస్యను పరిష్కరించండి
### 1979 లో తండ్రులు కొన్న భూములు
### పట్టా పాసు బుక్కులు ఉన్నా పరేషాన్ చేస్తుండ్రు
### జిల్లా కలెక్టర్ కు రామకిష్టాపూర్ రైతుల వేడుకోలు





**వెంకటాపూర్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**
మా తాతలు, తండ్రులు కొనుగోలు చేసిన భూములు... గత 43 ఏళ్లుగా భూమిని సాగుచేసుకుంటున్నాం...భూములకు రిజిస్ట్రేషన్ ఉండి, ధరణి పాసు బుక్కులు వచ్చాయి... మేము నిరందిగా ఉంటున్న సమయంలో తాను వారసుడినని... ఈ భూములు మావని ఓ వ్యక్తి వచ్చి మమ్మల్ని పరేషాన్ చేస్తుండ్రూ... పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఇబ్బందులకు గురిచేస్తుండ్రూ... అన్ని ఆధారాలు ఉన్నా గత నెల రోజులుగా తమను ఇబ్బందుల పాలు చేస్తుండ్రూ... జిల్లా కలెక్టర్ గారు మీరైనా చొరవ చూపి మా భూముల జోలికి రాకుండా చూడండి... అంతా నిరుపేదలం, మీ కెంతో రుణపడి ఉంటామంటూ వెంకటాపూర్ మండలంలోని రామకిష్టాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద రైతుల జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్యను వేడుకుంటున్నారు. వివరాలలోకి వెళితే.., ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామకిష్టాపూర్ గ్రామ శివారులో 288 సర్వే నెంబర్‌లో మొత్తం 9 ఎకరాల 18 గుంటలు ఉంది. అందులో నుండి అదే గ్రామానికి చెందిన 9 మంది రైతులు సర్వే నెంబర్ 288 అబ్దుల్ గఫూర్ పట్టా భూమి 2 ఎకరాల 36 గుంటల భూమిని 1979 వ సంవత్సరంలో వారి తల్లిద ండ్రులు, తాతలు ఎడ్ల సదరు కంచె కోసం చేశారు. సర్వే నెం. 288/బి లో మూడికె చిన్న కొమురయ్య 0.28 గుంటలు, 288/సి లో వేల్పుల శ్రీనివాస్ 0.23 గుంటలు, 288/డి/1 లో వేల్పుల వెంకటయ్య 0.11 గుంటలు, 288/డి/2 లో వేల్పుల కొమురమ్మ 0.06 గుంటలు, 288/డి/3 లో వేల్పుల రాములు 0.06 గుంటలు, 288/ఇ/1 లో మాదం బిక్షపతి 0.12 గుంటలు, 288/ఇ/2 లో మాదం నాగరాజు 0.05 గుంటలు, 288/ఇ/3 లో మాదం భూమయ్య 0.06 గుంటలు, 288/ఎఫ్ లో మండల ఎల్లయ్య లు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకొని పట్టా పాసు బుక్కులు తీసుకొని భూమిని అనుభవిస్తున్నారు. అలాగే మిగతా 6 ఎకరాల 18 గుంటల భూమిలో 288/ఏ/1 లో ఎద్దు చిన్న రాజయ్యకు 0.30 గుంటలు, 288/ఏ/2 లో ఎమ్డీ. యాకూబ్ పాషా (అబ్దుల్ గఫూర్ మనవడు) కు 3 ఎకరాల 8 గుంటలు, 288/ఏ/అ లో ఎద్దు రాజ్ కుమార్ పేరున 2 ఎకరాల 20 గుంటలు ఉంది. ఈ భూమిలో నుండి దేవాదుల పైపు లైన్ పోవడంతో సుమారు 1 ఎకరం భూమికి ప్రభుత్వం పరిహారం చెల్లించింది. అయితే సుమారు 43 ఎకరాల నుండి ఈ భూమి లో రైతులు సాగుచేసుకుంటుండగా 2 ఎకరాల 36 గుంట




భూమిని రైతులు ఎడ్ల సదరు కంచె కోసం వదిలి వేసుకున్నారు. ఈ క్రమంలో గణపురం గ్రామానికి చెందిన ఎమ్డీ. యాకూబ్ పాషా అనే వ్యక్తి సుమారు నెల రోజుల క్రితం గ్రామానికి వచ్చి ఈ భూములు మావంటూ రాళ్ల తీసుకువచ్చి పాతి మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని బాధిత రైతులు తెలిపారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ విచారణ జరిపించి మా భూముల జోలికి ర్బాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

## పట్టణంలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**జనగామ టౌన్, డిసెంబరు 2 ప్రభాతవార్త :**
జనగామ పట్టణంలో అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు) ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే హన్మకొండ రోడ్‌లో స్ట్రీట్ వెండింగ్ జోన్స్ ఏర్పాటు చేయాలన్నారు. నర్సరీలు, పట్టణ ప్రకృతి వనాలలో మొక్కలను హరితహారం కార్యక్రమం ప్రారంభమయ్యే లోగా అవసరమైన మొక్కలను పెంచవలసిందిగా కమిషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, కమిషనర్ జె.రజిత, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ మహిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

### వర్ధన్నపేట శాసన సభ్యులు ఆరూరి రమేష్



**ఐనవోలు,ప్రభాతవార్త**
పేదల ఆరోగ్యమే లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని వర్ధన్నపేట శాసన సభ్యులు ఆరూరి రమేష్ అన్నారు.శుక్రవారం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన తానుగుండ్ల ఎలిజబెత్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.60వేల చెక్కును హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో బాధితుడి కుటుంబ సభ్యునికి ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తెరాస ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఆరోగ్య శ్రీలో వర్తించని వ్యాధులకు ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదల వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తుందన్నారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్,ఉపసర్పంచ్ రిపిక రమేష్,సోషల్ మీడియా ఇంచార్జీ గూబ అరుణ  ̄,నాయకులు సింగారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న రాజనాల

**పోచమ్మమైదాన్, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని కొత్తవాడ ప్రాంతానికి చెందిన కూరపాటి సంపత్ కుమార్తె రశ్మిత నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి, యెలుగం శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో చిప్ప వెంకటేశ్వర్లు, మండల శంకర్, అడిగొప్పుల సంపత్, పాల్గొన్నారు.



## భూమి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని ధర్నా




### సీపీఐ నాయకుల రిమాండ్

**ఎల్కతుర్తి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
మండలంలోని వివిధ గ్రామాల్లో మిషన్ కాకతీయ ద్వారా ఊర చెరువు పునరుద్ధరణ పనుల ద్వారా బ్యాక్ వాటర్ ద్వారా భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, ఎఐవైఎఫ్ జాతీయ నాయకులు మారపాక అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన రైతులు మిషన్ కాకతీయ ద్వారా ఊర చెరువు పునరుద్ధరణ చేయడం కోసం స్థానిక తహశీల్దార్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. పాత చెరువు ఉన్న విధంగా కాకుండా కొత్తగా మత్తడి వారు మత్తడి పెంచడం మూలంగా మా పట్టు భూము బ్యాక్ వాటర్ ద్వారా సుమారు 100 ఎకరాల ముంపుకు గురయ్యాయని చెరువు తూము మత్తడి పాత విధంగా ఉన్నపుడు రెండు పంటలు సాగు చేసుకుంటూ తరతరాలు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. మిషన్ కాకతీయ ద్వారా ఊర చెరువు పునరుద్ధరణ జరిగిన తరువాత నాలుగు సంవత్సరాల నుంచి వర్షాలు సకాలంలో రావడం మూలంగా చెరువు నీటి మట్టం రోజు రోజుకు పెరగడంతో జీవనాధారమైన పటంటలు వేయలేక పోతున్నారు. చెరువు వాటర్ కాణం వల్ల తూము మత్తడి ఎత్తును తగ్గించడం ద్వారా ముంపుకు గురైతున్న మా భూముల్లో తిరిగి వ్యవసాయం చేసుకునే విధంగా దుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష్మణ్ సీపీఐ నాయకులు మర్రి శ్రీనివాస్, చంద్రమొగిళి, నిమ్మల మనోహర్, గడ్డం రాజనర్సు, రైతులు మారపాక శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైన్ క్లీన్, గార్బేజ్ లిఫ్టింగ్‌ను క్రమం తప్పకుండా చేయాలి

**పోచమ్మమైదాన్, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ సూచనల మేరకు డివిజన్ పారిశుధ్యం, శానిటేషన్ పనులు, క్రమం తప్పకుండా నిర్వహించాలని, డివిజన్ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల దోమల వల్ల సీజనల్ వ్యాధులు ప్రభవిల్లే ప్రమాదం ఉన్నందున స్థానిక ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా డివిజన్ పరిధిలోని కాలనీలలో చూడాలని బల్దియా అధికారులను ఆదేశించడం జరిగింది. స్థానిక కార్పొరేటర్ సూచనల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్, జవాన్లు శానిటరీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులతో వెంకటేశ్వరస్వామి ఆలయ లైన్, పిన్నవారి వీధి, విశ్వకర్మ వీధిలతో పాటు పలు కాలనీలలోని రోడ్ల పక్కన చెత్త కుప్పలను, డ్రైనేజీ కాలువలులో నిలిచి ఉన్న వ్యర్థాలను తీయించి గార్బేజ్ లిఫ్టింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, డివిజన్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిలో మట్టి దందా

**గ్రామం కోసం అంటూ బుకాయింపు మాటలు**
**బొందల గడ్డగా మారుతున్న ప్రభుత్వ భూములు**
**కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు**
**ఊరికోసం అయితే బిల్లులు రావా**



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 02**
ప్రభుత్వ భూములో మట్టిని తోడుతూ ఊరికోసం అంటూ ప్రభుత్వ భూములను బొందల గడ్డగా మారుస్తున్నారు. గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ గాడేపల్లి గ్రామంలో ప్రతి ఒక్కరి నోట జోరుగా వినిపిస్తున్న మాట. ఊరికోసం అంటూ ఉత్త మాటాలు, బుకయించే మాటలు చెప్పుతూ అధికార పార్టీ నాయకులే ప్రభుత్వ భూములో మట్టిని తోడుతూ బిల్లులు వసూల్ చేస్తూ జేబులు నింపుకుంటున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఈ నోట ఆనోట వినిపిస్తున్న మాటాల ప్రకారం లక్షల రూపాయలు విలువ చేసే మట్టిని కోళ్లగొడుతూ అతి తెలివి ప్రదర్శిస్తున్నారని చెడుతున్నారు. స్థానికంగా చూసిన ప్రతి ఒక్కరు ఊరు కోసం అయితే విలువైన ప్రభుత్వ భూమిని బొందల గడ్డగా చేయడం ఎందుకని ఊరు కోసం అయితే తోడుతున్న మట్టికి బిల్లులు రావా అని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ఏమైనా ప్రభుత్వ భూములో మట్టి తోడుకోమని చెప్పారా అని చూసే వారు ప్రశ్నార్థకంగా చూస్తున్నారు. అధికార పార్టీ నాయకుల అండదండలు ఉండడంతో ఏమి చేయలేని పరిస్థితులు నెలకొన్నాయని చర్చించు కుంటున్నారు. ఇంత తతంగం జరుగుతున్నా ప్రభుత్వ మైనింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడ చూడని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైన విలువైన ప్రభుత్వ భూమి నిబొందల గడ్డగా చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# వరంగల్ వార్త

## కేంద్ర ప్రభుత్వం 4లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలి

**..సిఐటియు కన్వీనర్ గనిపాక ఓదెలు**



**మామునూర్ ప్రభాతవార్త డిజెంబర్ 02:**
ఖిలావరంగల్ మండలం లోని రంగశాయి పేట ఆర్టీవో జంక్షన్ కేంద్రంలో సిఐటియు కన్వీనర్ గనిపాక ఓదేలు ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పో రేట్ సంస్థలకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాన రంగాల కేంద్ర వెల్ఫేర్ చట్టాలను రక్షించుకోవాలని 1996ల యునైటెడ్ ప్రభుత్వం లో వామపక్షాల మద్దతో సాదించుకున్న సంగతి గుర్తు చేశారు. బిజెపి రెండవ సారి కేంద్రంలో అదికారంలోకి వచ్చాక కార్మికుల చట్టాలను కాల రాస్తుందని గుత్తేదారులకు రెడ్ కార్పెట్ వేస్తుందని అన్నారు. కార్మిక కో కన్వీనర్ మీడియా ఇంచార్జి గజ్జ చందు మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను 13 రకాల వెల్ఫేర్ చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసకు వచ్చిందని అన్నారు. 50సంవత్సరాలు నిండిన భవన నిర్మాన కార్మికునికి 5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివాభం ప్రసూతి కానుకగా లక్ష రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన భవన నిర్మాన కార్డు కలిగిన ప్రతి కార్మికునికి మోటార్ సైకిల్ ఇవ్వాలని అడ్డా ప్రదేశాలలో సౌకర్యాలు కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగశాయిపేట ఎరియా కమిటి ఎం.అనిల్, ఎస్.విజయ్, శాగంటి ప్రభాకర్, బొంత సంపత్, జన్ను భరత్, బాబురావు, వెంకటేశ్, రఘుపతి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఆద్వర్యంలో తూర్పు ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం

**..దలిత మహిలపై దాడిని ఖండించిన బిజెపి శ్రేణులు**

**..నిందితులను కాపాడేందుకు ఎమ్మెల్యే కుట్రలు**



**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 02:**
దలిత మహిళపై లైంగిక దాడికి పాల్పడిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరెందర్ వ్యక్తిగత అసిస్టెంట్ ను కఠినంగా శిక్షించాలని వరంగల్ తూర్పు బిజెపి ఆద్వర్యంలో ఎమ్మెల్యే నరెందర్ దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. ఈ సంధర్బంగా వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, వరంగల్ బిజెపి కంటెస్టెడ్ కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ దళిత మహిళపై లైంగికి దాడిచేసిన ఎమ్మెల్యే పిఎను పోలీసులపై వత్తిడి తెచ్చి కాపాడే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యేకు తెలియకుండా పియేలు ఎలా చేస్తారని ఈ కేసువెనక అసలు మర్మం తెలియాలంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఎంతో మందిని ప్రతిపక్ష కార్యకర్తలను స్టేషన్లో పెట్టి చిత్రహింసలు పెట్టిచ్చిన ఘనత ఆయనకే దక్కిందిని వరంగల్ ప్రజలకు అన్ని తెలుసని అన్నారు. కీచక పి.ఎ ను కాపాడే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని నైతిక భాధ్యత వహించి వెంటనే రాజీనామ చేయాలని అన్నారు. పోలీసులు నిస్పక్షపాతంగా విచారణ జరిపి కేసు వెనక ఉన్న నిందుతులకు శిక్షపడేలా చేయాలని లేని పక్షాన బిజెపి ఆద్వర్యంలో ఉధ్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల బి.జెపి సీనియర్ నాయకులు అచ్చ విధ్యాసాగర్, ఉపాధ్యాక్షులు కనుకుంట్ల రంజిత్, ఎరుకల రఘునారెడ్డ, ప్రచార కార్యదర్శి భైరి శ్యాం సుందర్, అసెంబ్లీ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిది బండి సాంబయ్య, బన్న ప్రభాకర్, గోక వెంకటేశ్, సుతారి గోపి, కోట సతీష్, నాగరాజు, కందిమల్ల మహేష్, మౌనిక, బండి సుజాత, సతీష్, రత్నం కిషోర్, నరసింహా, దిలీప్, నాగరాజు గౌడ్, భైరి హరీష్, గూడూరు కృష్ణ, భాస్కర్, శ్రీకాంత్, గుర్రపు సత్యనారాయణ, రాజేష్, హన్మంత శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహా ప్రతిష్ఠ

**..ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అరూరి**



**హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 02:**
గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ హసనపర్తిలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో విగ్రహా ప్రతిష్ఠ వేద మంత్రోచ్చరనల మద్య అంగరంగ వైభవంగా ప్రతిష్ఠించారు. ఈ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే వరంగల్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు అరూరి రమేశ్ కు గౌడ సంఘం ప్రతినిదుల ఆద్వర్యంలో భారీ గజమాలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు వల్లాల యాదగిరి గౌడ్, అధ్యక్షుడు వల్లాల గణేష్ గౌడ్, కార్యదర్శి మడ్డి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బోనగాని రఘుపతి గౌడ్, దొనికల సారంగపాని గౌడ్, వల్లాల బోనగానిచిన్న సాంబయ్య గౌడ్, బోనగాని చిన్న కుమారస్వామి గౌడ్, ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, వల్లాల రమీందర్ గౌడ్ డివిజన్ నాయకులు గౌడ సంఘం ప్రతినిధులు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## కెవికె ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా.రాజన్న కు అవార్డు



**మామునూర్ డిసెంబర్ ప్రభాతవార్త 02:**
పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీకి చెందిన కృషి విజ్ఞాన కేంద్రం, ప్రధాన శాస్త్రవేత్త అధిపతి డా.ఎన్ రాజన్నకు జాతీయ స్థాయి అవార్డు దక్కింది. గోవా యూనివర్సిటీలో జ్ఞాన పీట్ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహిత దామోదర్ మాజి డా.రాజన్న కు జాతీయ పర్యావరణ సైన్స్ అకాడమీ ఫెలో అవార్డులను అందజేశారు. డా.రాజన్న వ్యవసాయ పశు వైద్య విశ్వవిద్యాలయాల్లో గత 21సంవత్సరాలుగా బోధన, పరిశోధన విస్తరణ విభాగాల్లో చేసినటువంటి కృషిని గుర్తించిన న్యూఢిల్లీ వారి జాతీయ పర్యావరణ ఫైన్స్ అకాడమీ వారు నెస ఫెలో అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా జాతీయ పర్యావరణ ఫైన్స్ అకాడమీ న్యూఢిల్లీ అధ్యక్షులు జావేద్‌ఖాన్ గోవా యూనివర్సిటీ ఉపకులపతి హిరాలాల్ బి మేనన్‌త దితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్ల స్థలాలు దక్కేంత వరకు పోరాటాలు ఉద్మృతం చేస్తాం

**..సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు తక్కల్లపెల్లి శ్రీనివాసరావు**



**ధర్మాసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 02**
పేదలకు ఇండ్ల స్థలాలు దక్కేంత వరకు పోరాటాలు ఉద్మృతం చేస్తామని పేదల పక్షాన నిలబడి పోరాటాలు కొనసాగిస్తామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు తక్కల్లపెల్లి శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె ప్రభాకర్ అన్నారు. మండలంలోని పెద్దపెండ్యాల గ్రామశివారు సర్వేనం.898భై 1లో 21.33 గుంటల ప్రభుత్వ భూమి ఉందని అన్నారు. ఈ స్థలాలను రియలన ఎస్టేలన మాఫియా కన్నేసి అక్రమాలకు పాల్పడుతుందని ఇలాంటి స్థలాలు ఇండ్లు లేని పేదప్రజలకు పంచాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చే వరకు పేదల పక్షాన సిపిఐ పార్టీ పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డబుల్ బెడ్ రూములు అతీగతీ లేవని అన్నారు. భూకబ్జాదారులు ప్రభుత్వ స్థలాలను కబ్జాచేసి విక్రయాలు చేసినా ప్రభత్వం అరవై గజాల్లో ఇంటిని నిర్మించుకుంటే అరెస్టులు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యకదర్శి బట్టు మల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మహిళా సంఘం రాష్ట్ర కార్కదర్శి నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు శ్రీనివాస్, రాసమల్ల ధీన, కారేపల్లి జ్యోతి, రీల్ పూర్ణచందర్ గిరిజన సమాక్య ప్రదాన కార్యదర్శి మాలోతు శంకర్, పెద్ద పెండ్యాల గ్రామ కార్యదర్శి గోకల రాజయ్య, రాజారపు రత్నం, ఎనగందుల రాజు, రాజారపు రాజు, రాజారపు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాస్తారోకో



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 02:**
వరంగల్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ఆల్ ట్రడ్ యూనియన్ కమిటి ఆద్వర్యంలో సిఐటియు జిల్లా కార్యదర్శి మక్కెర రామస్వామి ఎఐటియుసి వరంగల్ జల్లా ప్రదాన కార్యదర్శి గన్నారపు రమేష్ గంగుల దయాకర్, ముఖ్య అతిదులుగా పాల్గొని ధర్నా నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేద్రప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని, ప్రభత్వం కార్పోరేట్ శక్తులను పెంచి పోషిస్తుందని అన్నారు. నిత్యవసరాలను సరుకుల ధరలను వపరీతంగా పెంచి సామాన్యులపై భారం మోపిందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా బిజెపి గద్దె దిగేవరకు ట్రేడ్ యూనియన్ ఆద్వర్యంలో పోకాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఇనుముల శ్రీనివాస్, పాషా, సిగారపు బాబు, ఎఐటియుసి నాయకులు దండు లక్ష్మణ్, జాన్ పాల్, రవి, ఉపెందర్, గున్నాల ప్రభాకర్, రాఘవులు, మీర్ సాజియా, అప్పాజి, వాణి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## గట్టు మల్లిఖార్జున స్వామి హుండీ లెక్కింపు

**వేలేర్ ప్రభాతవార్త డిసెంబర్ 02**
మలికుదుర్ల గ్రామంలోని శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపులు శుక్రవారం జరిగాయి. ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు ఆద్వర్యంలో జరిగిన లెక్కింపులో దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ జి.సంజీవ రెడ్డి, ఎంపిపి సమ్మిరెడ్డి, జెడ్పిటిసి చాడ సరిత హాజరయ్యారు, ఈ మేరకు ఆలయ ఆవో హుండి లెక్కింపు వివరాలు వెల్లడిస్తూ 50768 రూపాయలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికుదుర్ల సర్పంచన రాజిరెడ్డి, ఎంపిటిసి బాల్లె వెంకటేశ్వర్లు, అర్చకులు వినయ్ శర్మ, మహేష్ శర్మ, ఒగ్గు పూజారులు సిబ్బంది పాల్గొన్నారు.




## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన రమేష్

**రఘునాథపల్లి, డిసెంబరు2 (ప్రభాతవార్త) :** మండలంలోని జాఫర్‌గూడెం గ్రామానికి చెందిన ఒరుగంటి కమలమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందింది. విషయం



తెలుసుకున్న తెరాస మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్ మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సునితరాజు, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ శాగ సురేష్, ప్రధాన కార్యదర్శి నర్ర అశోక్, ఉపాధ్యక్షులు కందుకూరి రాజు, ఇల్లందుల సంపత్, సాగ కుమార్, కోడెల రాములు, కావటిరవి పాల్గొన్నారు.

## చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

**జఫర్‌గఢ్, డిసెంబరు2 (ప్రభాతవార్త) :** చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిషనయత్ ఉంటుందని ఎంపీపీ



రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్ అన్నారు. మండలంలోనా సాగరం క్రాస్‌రోడ్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న దుప్పట్లు పంపిణీకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్వప్న, ఎంపీటీసీ జ్యోతి, రజిత, యాకయ్య, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ నర్సింగమ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చిలువేరు శివయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్వరితగతిన పనులుపూర్తి చేయాలి

**రఘునాథపల్లి, డిసెంబరు2 (ప్రభాతవార్త) :** త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఎంపీడీవో హషీం అన్నారు. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం మండలంలోని జాఫర్‌గూడెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత పటిష్టంగా చేపట్టిన హరితహారంలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేయనున్న నర్సరీని ఎంపీడీవో హషీం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మొక్కలు నాటేందుకు నూతనంగా నర్సరీని, నర్సరీ ఏర్పాట్లను పరిశీలించారు. ఈజీఎస్ కూలీలతో 25వేల నర్సరీ మొక్కల బ్యాగుల ద్వారా మొక్కలను పెంచనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఈసీ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విద్యుత్‌బకాయి బిల్లులు పూర్తిస్థాయిలో చెల్లించాలి

### -ఎస్ఈ వేణుమాధవ్

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు2 (ప్రభాతవార్త) :** స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రంలోని నూతన ప్రాంగణంలో సబ్‌డివిజన్ పరిధిలోని విద్యుత్ ఉద్యోగులతో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా విద్యుత్ అధికారి, ఎస్ఈ ఆపరేషన్ జనగామ ఎన్‌పీడీసీఎల్ వేణుమాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసమావేశంలో ముఖ్యంగా విద్యుత్ సరఫరా విద్యుత్ బిల్లుల బకాయిలపై ఆయన మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించే లక్ష్యంగా ప్రతీ ఉద్యోగి పనిచేయాలన్నారు. ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరపు అగ్రికల్చర్ బిల్లులు ఈనెల 5వ తేదీనుంచి వ్యవసాయ సంబంధిత బోరుబావుల విద్యుత్‌సరఫరా వాడకం చార్జీలు వసూలు చేయాలని పేర్కొన్నారు. అందుకు వినియోగదారులు తమయొక్క ప్రస్తుత బిల్లులు అలాగే బకాయిలు చెల్లించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు. వ్యవసాయ వినియోగదారులు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలని, వాటివల్ల సరఫరా వృధా అవడమే కాకుండా విద్యుత్ నియంత్రికలపై అధికభారం పడి కాలిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రతీ మోటారుకు కెపాసిటర్ తప్పనిసరిగా బిగించి సరఫరా పొదుపు చేయాలన్నారు. అలాగే మీటర్ ద్వారా విద్యుత్ సరఫరా వాడుతున్న ఎస్సీ,ఎస్టీ విద్యుత్ వినియోగదారులు మీసేవా ద్వారా పొందిన కులధ్రువీకరణ పత్రాలను సంబంధిత ఏఈ కార్యాలయాల్లో అందించి ప్రభుత్వ పరంగా వచ్చేనెలకు 101యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా రాయితీని పొందాలని సూచించారు. అక్రమంగా విద్యుత్ సరఫరా వాడుతున్న వారిని గుర్తించి తనిఖీ విభాగం అధికారుల ద్వారా విద్యుత్ చౌర్యం కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ సంస్థలోని సిబ్బందికి సహకరిస్తు వారితో సమానంగా కష్టపడుతున్న అన్ మ్యాండ్ వర్కర్ల సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తామని చెప్పారు. ఈసందర్భంగా అధికారులు, చురుకుగా పనిచేస్తున్న గుత్తేదారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీఈ ఆపరేషన్‌ఘన్‌పూర్ ఎం.హుస్సేన్‌నాయక్, ఏడీఈ ఘన్‌పూర్ జి.సత్యనారాయణ, ఏఏవో స్వర్ణలత, ఏఈలు చంద్రమోహన్, ప్రవీన్, రమేష్,విశ్వసాహితి, సబ్‌ఇంజనీర్లు సాధన, వరుణ్, రాంబాబు, వినీత్‌రెడినడ, లైన్‌ఇన్‌స్పెక్టర్లు నీలం ఐలేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




## చాగల్లులో సబ్‌జూనియర్ జిల్లాస్థాయి కబడ్డీ ఎంపికలు

**స్టేషన్‌ఘన్‌పూర్ డిసెంబరు2 (ప్రభాతవార్త) :** మండలంలోని చాగల్లు గ్రామం ప్రభుతవ ఉన్నత పాఠశాలలో ఈనెల 4(ఆదివారం)సబ్‌జూనియర్ బాలబాలికల ఓపెన్ జనగామ జిల్లాస్థాయి కబడ్డీ ఎంపికలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అనుమతితో స్టేషన్‌ఘన్‌పూర్ మండల కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, చాగల్లు గ్రామసర్పంచ్ పోగుల సారంగపాణి శుక్రవారం తెలిపారు. ఈ ఎంపికలుజిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వైన.కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య సూచనల మేరకు ఘన్‌పూర్ మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్, కోశాధికారి చింతకింది సుధాకర్ పరనయవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడా ఎంపికలలో పాల్గొనే బాలబాలికలు డిసెంబరు 31, 2006తరువాత జన్మించిన వారై ఉండాలన్నారు. అలాగే 55కేజీల లోపు బరువు ఉన్నవారు మాత్రమే పాల్గొనాలని, ఎంపికలో పాల్గొనే వారు తమ పదవ తరగతి మెమోతో ఆదివారం ఉదయం 9.30గంటల లోపు చాగల్లు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో హాజరుకావాలన్నారు. ఇక్కడ ఎంపికైన వారు మంచిర్యాలలో ఈనెల 16,17,18, 19తేదీల్లో జరగబోయే ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్ కం సెలక్షన్ స్టేట్ చాంపియన్ షిప్‌లో పాల్గొంటారన్నారు. వివరాలకు 9963863436 / 7013486165 నంబర్‌లను సంప్రదించాలన్నారు.



## తహసీల్దార్‌పై అట్రాసిటి కేసునమోదు చేయాలి

**రఘునాథపల్లి, డిసెంబరు2 (ప్రభాతవార్త) :** రఘునాథపల్లి తహసీల్దార్ ఎండి.అన్వర్‌పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసునమోదు చేసి విధులనుంచి డిస్మిస్ చేయాలని మేకలగట్టు ఎంపీటీసీ బానోతు భిక్షపతి నాయక్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని జీబీతండాకు చెందిన గిట్టనివారు కొందరు తాను 40ఎకరాలు అక్రమ పట్టా చేసుకున్నానని చేసిన తప్పుడు ఆరోపణలను ఫిర్యాదుగా స్వీకరించి తనను తన కుటుంబ సభ్యులను తహసీల్దార్ బెదిరింపులకు గురిచేస్తు మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈసంఘటనపై ఆయనపై రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ అధికార టీఆర్ఎస్ పార్టీకి చెందిన మేకలగట్టు ఎంపీటీసీ బానోతు భిక్షపతి నాయక్ కోరారు. తహసీల్దార్‌ను విధులనుంచి సస్పెండ్ చేయాలని కోరుతూ చీఫ్ సెక్రటరీకి, జనగామ జిల్లా కలెక్టర్‌కు, డీజీపీకి, రెవెన్యూ ఉన్నతాధికారులను కోరినట్లు తెలిపారు. తక్షణమే కలెక్టర్ చొరవ తీసుకుని తనకు తన కుటుంబానికి రక్షణ కల్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు. లేనిపక్షంలో ఆత్మహత్య చేసుకుంటానని అన్నారు.



## బూత్‌స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలి

**పాలకుర్తి, డిసెంబరు2 (ప్రభాతవార్త) :** బీజేపీ పాలకుర్తి మండలశాఖ అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్ హాజరై మాట్లాడుతూ బూత్‌స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలని, అసంపూర్తిగా ఉన్న బూత్ కమిటీలను తక్షణమే కమిటీలను నియమించాలని వారు కోరారు. 2023లో తెలంగాణ రాష్ట్రంలో ఎగిరగబోయే జెండా అది కాషాయజెండా అని పిలుపునిచ్చారు. అందుకు అనుగుణంగా బూత్‌స్థాయిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కరణకోసం ఉద్యమాలు చేపట్టాలని మండలంలోని కార్యకర్తలను కోరారు. భవిష్యత్ రోజులు బీజేపీవని వారు ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లయ్య, జిల్లానాయకులు చిలువేరు కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి మారం రవికుమార్, కడుదుల నిరంజన్, పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు మహేందర్, ఓబీసీ మండల అధ్యక్షుడు సోమేశ్వర్, చిదురాల హరికృష్ణ, రామారావు, మహేష్, రాణాప్రతాప్, వినయ్ పాల్గొన్నారు.



## ముదిరాజ్‌యువజన సమాఖ్య మండల అధ్యక్షుడిగా పొన్నం శ్రీకాంత్

**బచ్చన్నపేట, డిసెంబరు2 (ప్రభాతవార్త) :** ముదిరాజ్‌యువజన సమాఖ్య బచ్చన్నపేట మండల అధ్యక్షుడిగా పొన్నం శ్రీకాంత్‌ను నియమించినట్లు ముదిరాజ్ యువజన సమాఖ్యరాష్ట్ర అధ్యక్షుడు యువరాజ్ తెలిపారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ముదిరాజ్ సమస్యలపై పోరాడుతామని, ముదిరాజులను రాజకీయంగా ఎదగనీయకుండా అణగదొక్కేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ముదిరాజ్‌లను బీసీడీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని పోరాటం చేస్తున్నా ఫలితం లేదన్నారు. తనపై నమ్మకంతో తనకు నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు దాసరి క్రాంతికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# కాటారం వార్త

## త్వరిత గతిన పనులను పూర్తిచేయాలి

కాటారం, డిసెంబర్ 02, ప్రభాతవార్త



మంధని నయోజక వర్గంకు విడుదల అయిన నిధులతో త్వరితగతిన పనునలు పూర్తి చేయాలని ఎంఎల్ఎ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. కాటారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సీడిపి కింద నియోజక వర్గంకు రూ. 2.12 కోట్లు విడుదల కాగా అట్టి నిధులతో చేపట్టాల్సి న పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. కాటారం మండలంలో మిషన్ భగీరథకు సంబందించిన సమస్యల విషయంలో వివరాలను అందించాలని త్వరలో ఇందుక సంబందించిన సమావేశంను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

## చింతకాని తెరాస మహిళ గ్రామ కమిటీ ఎన్నిక

కాటారం, డిసెంబర్ 02, ప్రభాతవార్త



కాటారం మండలం చింతకాని తెరాస మహిళ గ్రామ కమిటీ ఎన్నిక మండల పార్టీ అద్యక్షురాలు ఎలుబాక సుజాత ఆద్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మంథని నియోజక వర్గ ఇంచార్జ్ పుట్ట మదు, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ ఆదేశాల మేరకు కమిటీ ఎన్నిక జరిగింది. అద్యక్షురాలుగా అరిగెల రూప(జ్యోతి), ఉపాద్యక్షురాలుగా అత్కురి సరిత, చకినాల రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా తదండ్ల స్వప్న, ప్రచార కార్యదర్శిగా భూపెల్లి లలిత, కోశాధికారిగా బొల్లి సమ్మక్క ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందల లక్ష్మారెడ్డి, రాజమౌళి, అత్కూరి బాలరాజు, రమేష్, మాదన్న తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల రక్షణ కోసం కృషి చేయాలి

కాటారం, డిసెంబర్ 02, ప్రభాతవార్త

బాలల హక్కుల రక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బాలలు తమ హక్కులను తెలుసుకొని వాటిని సక్రమంగా ఉపయోగించుకోవాలని సిడబ్ల్యూసి సభ్యులు కే దామోదర్ అన్నారు. శుక్రవారం కాటారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంచార్జ్ హెచ్ఎం ఖాన్ అధ్యక్షతన జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆద్వర్యంలో విద్యార్ధులకు బాలల సమస్యలు సంబందిత చట్టాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో దామోదర్ మాట్లాడారు. జిల్లాలలో బాలల పరిరక్షణ విభాగం సమర్ధవంతంగా పనిచేస్తుందని, బాలలు చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉన్నతంగా ఎదగాలని సూచించారు. బాలల సమస్యలపై 1098 జిల్లా బాలల పరిరక్షణ విభాగంకు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి వెంకటస్వామి, సోషల్ వర్కర్ శైలజ పాల్గొన్నారు.



## వికలాంగుల శాఖను స్వతంత్ర్యంగా కొనసాగించాలి

నల్లబెల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త



వికలాంగుల పేరు దివ్యాంగులుగా మారిందే తప్పా వారి తలరాత మారలేదని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా శాఖ వికలాంగుల శాఖను కలిపి కొనసాగించేందని అలా కొనసాగించకుండా వికలాంగులకు శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి స్వతంత్ర్యంగా కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా జిల్లాలోని దివ్యాంగుల బ్లాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేసి దివ్యాంగులకు ఆర్థిక చేయూతనందించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. దివ్యాంగులలో ఎక్కువ శాతం మంది అంగ వైకల్యంతో అవమానాలు భరిస్తూ ఆర్థికంగా చితికి పోతున్నారని వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక సంక్షేమ పథకాలను అందించడంతో పాటు దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని ఆయన పేర్కొన్నారు.

## ముదిరాజు జిల్లా అధ్యక్షులుగా దేవేందర్

ములుగు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాశ్ ములుగు జిల్లా అధ్యక్షునిగా తాడ్వాయి మండలానికి చెందిన బొల్లు దేవేందర్‌ను నియమిస్తూ శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో నియామక ఉత్తర్వులు అంజేశారు. ఈ సందర్భంగా ఆయన బండ ప్రకాశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



## ఆర్టీసీ కొరియర్ సర్వీస్‌ను ప్రజలు వినియోగించుకోవాలి

ములుగు టౌన్, డిసెంబర్ 02, ప్రభాతవార్త

ఆర్టీసీ సంస్థ లాజిస్టిక్ వారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించగా ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ వేణుగోపాల్, వరంగల్ రీజీయన్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రవన్, ములుగు బస్టాండ్ ఇంచార్జ్ పి.మోహన్, వరంగల్ రీజీయన్‌లోని డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లతో ములుగు పట్టణ మార్కెటింగ్ ప్రాంతాల్లో టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్ ర్యాలీ నిర్వహించిన సందర్భంగా అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రయివేటు కొరియర్ సర్వీసులకు ధీటుగా పార్సల్స్‌ను, కవర్‌లను అతితక్కువ సమయంలో వేగంగా భద్రంగా వినియోదారులకు చేరవేయబడునని అన్నారు. ప్రయివేటు కొరియర్ కంటే అతితక్కువ ధరలకు పంపడం జరుగుతుందని అన్నారు. ప్రతిఒక్కరూ ఆర్టీసీ కొరియర్ సేవలను వినియోగించుకుని ఆర్టీసి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.




## ఎన్‌సీఎస్‌టీసీలో విద్యార్ధుల ప్రతిభ

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:



పాల్వంచ వేదికగా రెజీనా పాఠశాల ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎన్‌సీఎస్‌టీసీ 2022లో పోస్టరింగ్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ న్యూట్రీ బూస్టర్స్ అనే అంశంపై జరిగిన పోటీల్లో విద్యార్థినులు ప్రథమ స్థానంలో నిలిచారు. తనిష్క, గ్రీష్మ, కృష్ణ కృతిక, హర్షిక, ఎం.శౌర్య, గైడ్ టీచర్ జ్యోతిలను డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌సింగ్, వైవీ సురేష్‌లు అభినందించారు.

# ఎర్రబోడును సందర్శించిన కోదండరాం

**- ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి చేయడంతోనే ఎఫ్‌ఆర్‌వో హత్య**

చంద్రుగొండ, డిసెంబర్ 2 - ప్రభాతవార్త:



రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన అటవీశాఖ అధికారి ఎఫ్‌ఆర్‌వో శ్రీనివాసరావు పోడు పోరు ఘర్షణలో చత్తీస్‌గఢ్ రాష్ట్ర వలస గొత్తికోయల దాడిలో గత వారం రోజుల క్రితం ఎఫ్‌ఆర్‌వో హత్యకు గురైన ఘటనపై శుక్రవారం మండలంలోని బెండాలపాడు పంచాయతీ శివారు ఎర్రబోడు గ్రామాన్ని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం సందర్శించారు. ఎఫ్‌ఆర్‌వో హత్యకు గల కారణాలను ఎర్రబోడు గ్రామ కుల పెద్ద రవ్వ రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. అలానే వారు ఎప్పటినుంచి ఎర్రబోడు గ్రామంలో నివసిస్తున్నారు. వారికి ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందిన ఆధార్, జాబ్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డులను పరిశీలించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడారు. అటవీ హక్కుల చట్ట ప్రకారం అడవిలో నివసించే హక్కు వీరు ఉందని, వీరిని గ్రామ బహిష్కరణ చేయాలంటూ గ్రామసభ ఏర్పాటు చేసి బహిష్కరించాలని తీర్మానం చేయడం హేయమైన చర్య అన్నారు. ఇక్కడే ఉంటారు వారికి ప్రజభుత్వ నుంచి అందాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు విద్య వైద్యం పాటు వివిధ అన్ని మౌలిక సదుపాయాలు ప్రభుత్వమే సమకూర్చాలని డిమాండ్ చేశారు. వారికి జరిగిన అన్యాయాన్ని ఎస్సీ,ఎస్టీ కమీషనర్, మానవ హక్కులకు ఫిర్యాదు చేసి వారికి న్యాయం చేస్తామని అన్నారు.

**- ఎఫ్‌ఆర్‌వో హత్యను ఖండించిన కోదండరాం**

ప్రభుత్వ అధికారులపై దాడులు చేయడం తీవ్రంగా ఖండిస్తూ శ్రీనివాసరావు హత్యకు దారి తీసిన పోడు ఘర్షణలో ఎఫ్‌ఆర్‌వోను హత్య ఘటనను తీవ్రంగా ఖండించారు. దాడులు ప్రతీ దాడులు సరికాదని, పోడు సాగుదారులు కూడా అధికారులతో సమన్వయంతో నిబంధనల ప్రకారమే పోడు కోసం పోరాటాలు ఏయాలని తప్ప దాడులు సరికావన్నారు. ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చూడాలని వారిని హెచ్చరిస్తూనే ఈ ఘటన అంతటికి ప్రభుత్వమే కారణమంటూ ఎప్పటి నుండో పోడు భూములకు పట్టాలు ఇస్తానని అన్న ప్రభుత్వం కాలయాపన చేయబట్టి ఈ ఘటన జరిగిందన్నారు.

# జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఓడి పోతామనే భయంతో ఎన్నికలు నిర్వహించని ప్రభుత్వం



**భూపాలపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త**

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తే ఓడిపోతామనే భయంతో టీబీజీకేఎస్ నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఎన్నికలు నిర్వహించటం లేదని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య ఆరోపించారు. భూపాలపల్లి ఏరియా లోని కేటికే 1వ గని ఆవరణలో శుక్రవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణిలో కార్మికులు టీబీ జీకేఎస్ పట్ల వ్యతిరేకత ప్రదర్శిస్తున్నారని, ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా టీబీజీకేఎస్‌ను ఓడించుటకు సిద్దంగా ఉన్నందున ఎన్నికలు నిర్వహించుటకు ముందుకు రావటం లేదని అన్నారు. ఎన్నికల తేదీ ప్రకటించని పక్షంలో జాతీయ సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని యాజమాన్యంను డిమాండ్ చేశారు. 11వ వేతన ఒప్పందం అమలు విషయంలో జరు గుతున్న జాప్యంను నిరసిస్తూ కార్మికులు మరో సమ్మెకు సిద్దం కావాలని, గత ఏడాది జూలై నుండి 11వ వేతన ఒప్పందం అమలు కావాల్సి ఉండగా వాయిదా వేస్తూ కోలిండియా యాజమాన్యం జాప్యం చేస్తుందని అన్నారు. డీపీ గైడ్‌లైన్స్ పేరుతో ఒక సీనియర్ కార్మికుడి వేతనం ఒక జూనియర్ అధికారి కంటే తక్కువ ఉండాలని ప్రతిపాదించటం హేయమైన చర్య అని అన్నారు. ఇలా చేయటం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతన సవరణ జరగాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ప్రతిపాదించటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దేశంలోని బొగ్గు రంగ పరిశ్రమను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమ్మివేయాలని ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్న క్రమంలో సింగరేణి సంస్థను ప్రవేటీకరణ చేసి లాభం పొందాలని తెలంగాణ సర్కార్ చూస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ఆర్థిక వనరులను ప్రభుత్వ అవసరాలకు వాడుకుంటూ వేలకోట్లు చెల్లించకుండా నూతన గనులను చేపట్టకుండా దివాలా తీయించి ప్రవేట్ వారికి అప్పగించుటకు సిద్దంగా ఉందన్నారు. సింగరేణి సంస్థ మనుగడ, కార్మికుల వేతన ఒప్పందంలో జాప్యంను నిరసిస్తూ సమ్మెకు సిద్దం కావాలని బుచ్చయ్య కోరారు. భూపాలపల్లి ఏరియాలో నూతనంగా నిర్మితమవుతున్న డబుల్ బెడ్ రూం క్వార్టర్స్‌ను సీనియార్టీ ప్రాతిపదికన కార్మికులకు అందజేయాలని, ఈనెల 4 ఆదివారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్న ఐఎన్‌టియుసి జనరల్ బాడీ సమావేశంను ఉద్యోగులు, కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటి జనరల్ సెక్రటరి రఘుపతిరెడ్డి, ఫిట్ సెక్రటరి బండి శ్రీనివాస్, నాయకులు రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్‌సీ కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్హర్ రావు, డిసెంబర్ 02, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తాడిచర్లలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా డిజిటల్ ఇండియాలో భాగంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సీఎస్‌సీ కేంద్రంను మంథని ఎంఎల్ఎ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలను చేస్తున్న సీఎస్‌సీ కేంద్రాలను ప్రశంసించారు. ఇలాంటి మోడల్ సెంటర్‌లు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు. నియోజక వర్గంలో మరిన్ని సీఎస్‌సీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌సీ సెంటర్ ఇంచార్జీ బేతోజు హరిక్రిష్ణకుమార్, విఎల్ఇ జల్లారపు ప్రియాంక, ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, జడ్పీటీసీ ఐత కోమల, కాంగ్రేస్ మండల అద్యక్షుడు బడితెల రాజయ్య, ఎస్సీ సెల్ జిల్లా అద్యక్షుడు దండు రమేష్ పాల్గొన్నారు.

## మిస్టర్ తెలంగాణను సన్మానించిన సింగరేణి జీఎం



**భూపాలపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త**

భూపాలపల్లి సింగరేణి ఏరియాకు చెందిన సుంకరి శ్రీనివాస్‌రెడ్డి మిస్టర్ తెలంగాణగా ఎంపికై బంగారు పతకం సాధించినందున జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఇండియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ నవంబర్ 27న నల్గోండలో నిర్వహించిన పోటీలలో భూపాలపల్లికి చెందిన సుంకరి శ్రీనివాస్‌రెడ్డి బాడీ బిల్డింగ్ 80 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించారు. అంతేకాకుండా బంగారు పతకంను పోంది మిస్టర్ తెలంగాణగా నిలిచారు. ఈ సందర్భంగా జీఎం అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ అధికార ప్రతినిధి శివకేశవరావు, క్రీడల గౌరవ కార్యదర్శి రాజు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ క్రాంతికుమార్, జిమ్ కోచ్ తిరుపతి పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన నారాయణరెడ్డి



**కాటారం, డిసెంబర్ 02, ప్రభాతవార్త**

కాటారం మండలం బయ్యారం గ్రామానికి చెందిన జాగిరి తిరుపతి కొడుకు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పీఏసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యంను ఇచ్చారు. ఆయన వెంట ఇబ్రహీంపల్లి సర్పంచ్ దబ్బెట సరోజన రాజేష్, ఉపసర్పంచ్ శేఖర్ ఉన్నారు.

## పేదలకు కొండంత భరోసా సీఎం సహాయ నిధి



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఇంటింటికి తిరుగుతూ వారి యోగక్షేమాలను తెలుసుకుంటూ సుమారు రూ. 7, 25,500/- విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ప్రజా బంధువు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో ఆస్పత్రిలో చికిత్స పొందిన పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయో గపడుతుందని ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ ఫలాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు నేరుగా ఫలాలను అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బోగి సువర్ణ సురేష్, పోశాల పద్మ స్వామి గౌడ్, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చైర్మన్‌కు ఘన సన్మానం



**భూపాలపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త**

తెలంగాణ గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఆయచిత్తం శ్రీధర్‌ను ఉమ్మడి వరంగల్ జిల్లాల గ్రంధాలయ సంస్థల చైర్మన్‌లు శుక్రవారం ఘనంగా సన్మానించారు. హన్మకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల గ్రంధాలయ సంస్థల చైర్మన్‌లు ఎండి అజీజ్‌ఖాన్, బొచ్చు వినయ్, బుర్ర రమేష్ ఆద్వర్యంలో ఆయచిత్తం శ్రీధర్‌ను శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం ఆయా జిల్లాల గ్రంధాలయాల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల, గణపురం, రేగోండ, చల్లగరిగ, మొగుళ్లపల్లి, టేకుమట్ల, కాటారం, మహాదేవ్‌పూర్ మండల గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేయాలని బుర్ర రమేష్ కోరారు.

## మృత కుటుంబానికి పరామర్శ



**కాటారం, డిసెంబర్ 02, ప్రభాతవార్త**

కాటారం మండల పరిధిలో చీమల కనుకమ్మ మృతి చెందగా శుక్రవారం మంథని ఎంఎల్ఎ, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని ప్రకటించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, జడ్పీటీసీ ఐత కోమల, కాంగ్రేస్ మండల అద్యక్షుడు బడితెల రాజయ్య, ఎస్సీ సెల్ జిల్లా అద్యక్షుడు దండు రమేష్ పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు లక్ష ఉద్యోగాలు విడుదల చేయాలి



**గణపురం, డిసెంబర్ 02, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని నిరుద్యోగులకు లక్ష ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసి వెంటనే నియామకాలు చేపట్టాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించి డిప్యూటి తహసీల్ధార్ వినయ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయటంతో పాటు నిరుద్యోగ భృతి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, నాయకులు మోరే ప్రేమ్ సాగర్, దండుగుల శశి, బొల్లం మదు, పనికల శివక్రిష్ణ పాల్గొన్నారు.

## కార్మిక జేఏసి ఆద్వర్యంలో నిరసన

**కోల్‌బెల్ట్, డిసెంబర్ 02, ప్రభాతవార్త**

కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం కార్మిక వర్గం సాధించుకున్న అనేక హక్కులను నాలుగు కోడ్‌లుగా మార్చి అమలు చేస్తున్నందున సత్వరమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల జేఏసి ఆద్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమంను చేపట్టారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కార్మికులు, నాయకులు కేంద్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే కార్మిక సంఘాలు సాధించుకున్న హక్కులను నాలుగు కోడ్‌లుగా మార్చి పార్లమెంట్‌లో ఆమోదించుకోవటం జరిగిందని అన్నారు. నాలుగు కోడ్‌లు అమలు జరిగితే కార్మికులు పనిస్థలాల్లో చట్టపరమైన హక్కులను కోల్పోతారని అన్నారు. కేంద్రం వెంటనే లేబర్ కోడ్‌లను ఉపసంహరించని పక్షంలో కార్మిక సంఘాల ఆద్వర్యంలో పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు కొరిమి రాజ్‌కుమార్, మోటపలుకుల రమేష్, క్యాతరాజు సతీష్, కుడుదుల వెంకటేష్, బందు సాయిలు, కంపేటి రాజయ్య, రమేష్, జోగ బుచ్చయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపి

**- ఎంపీపి గుగులోతు అరుణ రాంబాబు**

*మరిపెడ, డిసెంబర్ 02, ప్రభాతవార్త:* మండలంలోని తండ ధర్మారం శివారు లచ్యా తండకు చెందిన



గుగులోతు బాజు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీపి గుగులోతు అరుణ రాంబాబు మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మాజీ ఎంపీపి గుగులోతు వెంకన్న, సర్పంచ్ బిక్కు, బాబునాయక్, లక్పతి, బాలకిషన్, పాల్గొన్నారు.

## ఛలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయాలి

*మరిపెడ, డిసెంబర్ 02, ప్రభాతవార్త:* విద్యుత్ ఆర్టిజన్లు తమ హక్కుల సాధన కొరకు తలపెట్టిన ఛలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయాలని విద్యుత్ ఆర్టిజన్ల రాష్ట్ర నాయకులు ధరావత్ సికిందర్ ఆర్టిజన్లకు



పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జెన్‌కో, ట్రాన్స్‌కో, ఏఎన్‌పి డిసిఎల్, ఎస్‌పిడిసిఎల్‌లో పనిచేస్తున్న ఆర్టిజన్లు చాలీ చాలని వేతనాలతో ఆర్థికంగా నానా తంటాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 4వ తేదీన హైద్రాబాద్‌లోని మింట్ కాంపౌండ్ ఎస్‌టి అసోసియేషన్ భవనంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్ల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నందున జిల్లా నలుమూలలో వివిధ విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆర్టిజన్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మన ఊరు మన చరిత్రను భావితరాలకు అందించాలి

*మరిపెడ, డిసెంబర్ 02, ప్రభాతవార్త:* ప్రతి ఒక్కరు మన ఊరు మన చరిత్రను భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని జిల్లా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జిల్లా కోఆర్డినేటర్ ఆర్. రత్నమాల అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్. ప్రేమలత ఆధ్వర్యంలో మన ఊరు మన చరిత్ర కార్యక్రమంపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ, పల్లెల చరిత్రను అక్షర రూపంలో భావిభారత పౌరులకు అందించాలన్నారు. గ్రామాల పుట్టుపూర్వోత్తరాలు, భౌగోళిక అంశాలు, సామాజిక, సాంస్కృతి, ఆర్థిక వనరులు, మంచినీటి వసతులు, తదితర అంశాలను పరిగణలోనికి తీసుకొని భావితరాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు, హత్యలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

**- కేసు నమోదు చేసి చర్లపల్లి జైలుకు తరలింపు**

*మహబూబాబాద్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:* గత కొంతకాలంగా కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య,




హత్యాయత్నం, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, దొంగతనాలకు పాల్పడడం, సామాన్య ప్రజలకు భయభ్రాంతులకు గురిచేయడం వంటి వివిధ రకాల నేరాలకు పాల్పడుతున్న కేసముద్రం స్టేషన్ గ్రామ శివారు, గిర్ని తండాకు చెందిన ఆంగోతు హరీష్, అనే వ్యక్తిని శుక్రవారం కేసముద్రం ఎస్సై రమేష్ బాబు, సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకోవడం జరిగిందని మహబూబాబాద్ రూరల్ సిఐ ఎస్. రవికుమార్ తెలిపారు. నేరస్తుడైన ఆంగోత్ హరీష్‌పై పిడియాక్టు కేసు నమోదు చేసి హైద్రాబాద్‌లోని చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్తుపై ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలి

**- జిల్లా విద్యాశాఖాధికారి ఎండి అబ్దుల్ హై**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:* ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు నిర్లక్ష్యాన్ని వీడి విద్యార్థుల భవిష్యత్తుపై ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎండి అబ్దుల్ హై అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని నంది నగర్, ఏటిగడ్డ తండ ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడంతో పాటు



విద్యాబోధన పట్ల విద్యార్థులకున్న శ్రద్ధపై వివరాలు అడిగి తెలుసుకొని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు విద్యార్థులకు విద్యాబోధనపై పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారులు మండలు శ్రీరాములు, ప్రధానోపాధ్యాయులు రాజు, కె. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో ప్రారంభమైన ఆపరేషన్లు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:* జిల్లా వ్యాప్తంగా పిల్లలు కలగకుండా ఉండాలనుకునే దంపతులు ఈ నెల 4 వరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో కోత, కుట్టు లేకుండా ఎన్ఎస్వీ ద్వారా మగవారికి ఆపరేషన్లు చేయడం జరుగుతుందని, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ లకావత్ వెంకట్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో సుమారు 37 మంది ఆపరేషన్లు చేయించుకోవడం జరిగిందని, వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బందులు, తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కేంద్ర ప్రభుత్వం కార్మికులను బానిసలుగా చేస్తుంది

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:* కేంద్ర ప్రభుత్వం అక్రమంగా తెచ్చిన 4 లేబర్ కోడ్‌లు కార్మికులను బానిసలుగా చేస్తుందని కార్మిక సంఘాల నాయకులు ధ్వజమెత్తారు.




శుక్రవారం జిల్లా కేంద్రంలోని కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా తహశీల్దారు కార్యాలయం ముందు సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్‌టియు సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్పోరేట్‌కు అనుకూల విధానాలు అవలంభిస్తూ కార్మికులను అధోగతి పాలు చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, రేషపల్లి నవీన్, బిల్లకంటి సూర్యం, ఎస్‌కె. మదార్, నాయకులు సామ పాపయ్య, కుంట ఉపేందర్, నాగన్న, రాజమౌళి, మల్లయ్య, దుర్గారావు, శ్యామ్, ఆజాద్, వెంకట నారాయణ, జనార్దన్, రవి, సోమయ్య, చైతన్య, నాగరాజు, భాస్కర్ రెడ్డి, యాకయ్య, జబ్బార్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం

*కురవి, డిసెంబర్ 02, ప్రభాతవార్త:* మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో అయ్యప్ప మాల ధరించిన స్వాములకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సత్యనారాయణ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని దాతలు శ్రీరాం నవీన్, వేముల ప్రసాద్, శ్రీరాం ఓం ప్రకాశ్, వీరన్న, రమేష్, బొమ్మగాని నారాయణ, లావుడ్య సుమన్, స్వామి, దాతల సహకారంతో అయ్యప్ప స్వామి భక్తులకు వారం రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున మాల ధరించిన అయ్యప్ప భక్తులు ఆలయానికి విచ్చేసి అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వాములు కర్నం ప్రసాద్, కోనేటి వీరన్న, కె. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## స్వీపర్, హెల్పర్ ధరఖాస్తులకు ఆహ్వానం

**- ఎంఈవో పూల్ చంద్**

*తొర్రూరు, డిసెంబర్ 02, ప్రభాతవార్త:* మండలంలోని నేరడ కస్తూర్బా విద్యాలయంలో తాత్కాలిక ప్రాతిపదికన ఖాళీగా ఉన్న స్వీపర్, హెల్పర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో పూల్ చంద్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ 7వ తరగతి చదువుకొని 40 సం౹౹ల లోపు వయస్సు ఉండాలని అర్హులైన అభ్యర్థులు ఈ నెల 6 వరకు ఎంఈవో కార్యాలయంలో పూర్తి చేసిన ధరఖాస్తులు అందచేయాలన్నారు.

# తెలంగాణ పులిబిడ్డలను డబ్బులతో కొనలేరు

## కెసిఆర్‌ను చూసి బిజెపి నాయకులు గజగజ వనుకుతున్నారు : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

**నెల్లికుదురు,డిసెంబర్ 2,ప్రభాతవార్త**

బిజెపి సన్యాసుల్లారా, తెరాస పార్టీకి చెందిన తెలంగాణ పులిబిడ్డలను డబ్బులతో కొనలేరని రాబోవు ఎన్నికల్లో కేసిఆర్ నేతృత్వంలో తెరాసపార్టీ విజయం తద్యమని, కెసిఆర్‌ను చూసి బిజెపి నాయకులు గజగజ వనుకుతున్నారని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎర్రబెల్లిగూడెం శివారు బడితండ గ్రామపంచాయతీ పరిసరాల్లోని మామిడితోటలో నియోజకవర్గ టిఆర్ఎస్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం పార్టీ శ్రేణులు పొనుగోటి దేవేందర్‌రావు అధ్యక్షతన మండలంలోని ఎర్రబెల్లిగూడెం, కాచికల్, మేచరాజుపెల్లి గ్రామాల తెరాస నాయకులతో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...చావునోట్లో తలపెట్టిన తెలంగాణను సాధించిన మహానాయకుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు.ఈడి, బిడి కేసులని కేసిఆర్ కుటుంబాన్ని బదునాం చేస్తున్నారన్నారు.తెలంగాణలో కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను యావత్తు భారతదేశంలో అన్ని రాష్ట్రప్రజలు హర్షిస్తున్నారని,అందుకే భారత ప్రజలకు కేసిఆర్ సంక్షేమ పాలన అవసరమౌతుందన్నారు.ప్రతి నాయకుడు నిత్యం ప్రజల మద్యలో ఉండి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్నా సంక్షేమాలు అందుతున్నాయా..ఏఏ పథకాలు ఎవ్వరికి చేరుతున్నాయనే విషయాలను ప్రతి 1వంద మందిని యూనిట్‌గా, ప్రస్తుతం ఏర్పాటు చేసుకుంటున్న బూత్‌కమిటీ తీసుకుని ఎప్పటికప్పుడు వారి జాబితాలను నమోదు చేసుకొవాలన్నారు.పార్టీ కన్నతల్లిలాంటిది, నాకు నెల్లికుదురు మండలం అంటే ప్రేమ ఉంటుందని,గత ఎన్నికల్లో అధిక మేజారిటీ ఇచ్చిన విషయాన్ని గుర్తుకు చేసుకున్నారు.పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,నెల్లికుదురు,ఎర్రబెల్లిగూడెం,శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్లు కాసం లక్ష్మారెడ్డి,పొనుగోటి దేవేందర్‌రావు,గుండా వెంకన్న,తొర్రూరు ఎఎంసీ వైస్‌చైర్మెన్ విజయ్‌యాదవ్,సర్పంచ్,ఎంపిటీసి మండల అధ్యక్షులు బీముడు,బత్తిని అనీల్,మాజీ ఎంపిపి ఎల్తూరి వెంకటమ్మ,తెరాస మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్,నాయకులు పొనుగోటి రామరావు,సర్పంచ్‌లు యాదగిరిరెడ్డి,నల్లాని నవీన్‌రావు,బొమ్మెర అశోక్,పరమేష్,మంగ్యా,మండల కోఅప్షన్ సభ్యులు ఎండి రహిమాన్,నాయకులు వెన్నాకుల శ్రీనివాస్,బూండ్ల శ్రీనివాస్,యూత్ విభాగం జిల్లా మండల నాయకులు యాకాంతం,కొమ్మినేని సందీప పటేల్,జంగ వంశీలతోపాటు పలువురు పాల్గొన్నారు.



# అనుమతులు తీసుకుని భవనాలు నిర్మించుకోవాలి

## -ఆర్డీవో సిహెచ్.మధుమోహన్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవన నిర్మాణాల అనుమతులు తీసుకోని, అనుమతులకు లోబడని నిర్మాణాలు, కట్టడాలను శుక్రవారం జనగామ పట్టణంలో కూల్చివేతలు చేపట్టారు. ఈసందర్భంగా టాస్క్‌ఫోర్స్ కన్వీనర్ సిహెచ్.మధుమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవన నిర్మాణాలు అనుమతులు తీసుకుని అనుమతులకు లోబడకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకుని కూల్చివేతలు చేస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఇప్పటికే పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. శుక్రవారం జరిగిన కూల్చివేతల్లో జిల్లా టాస్క్‌ఫోర్స్ కన్వీనర్ సిహెచ్.మధుమోహన్, జిల్లా కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# నేటి విద్యాశాఖ ముట్టడిని విజయవంతం చేయండి

## - టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మయ్య

**బచ్చన్నపేట, డిసెంబరు2 ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం 2004లో ఎంతో ఘనంగా ప్రారంభించిన కేజీబీవీ పాఠశాలలు గత ఎనిమిదేళ్లుగా పూర్తిగా నిర్లక్ష్యానికి గురై సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయని, నేడు శనివారం పాఠశాల సంచాలకుల కార్యాలయం ముందు టీపీటీఎఫ్ నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించనున్నట్లు టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మయ్య తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని విద్యాశాఖ కమిషన్‌ను పలుమార్లు విన్నవించినపనపటికీ వారినుంచి ఎలాంటి స్పందన రాలేదని, అందుకే టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ సమస్యల పరిష్కారం కోసం మూడంచెల ఉద్యమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ధర్నా కార్యక్రమానికి కేజీబీవీ సిబ్బంది, టీపీటీఎఫ్ కార్యకర్తలు తమ డిమాండ్ల పరిష్కారం కోసం హైదరాబాద్ తరలిరావాలని డీఎస్ఈ ముట్టడిని విజయవంతం చేయాలని వారు కోరారు.



# కూనూరు గ్రామాన్ని మండలంగా చేయాలి

**జఫర్‌గడ్, డిసెంబరు2 ప్రభాతవార్త :**

మండలంలోని కూనూరు గ్రామాన్ని మండలంగా చేయాలని గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈసందర్భంగా కూనూరు గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో భాగంగా కూనూరు గ్రామాన్ని మండలకేంద్రంగా ఏర్పాటు కొరకు తీర్మానం చేయనైంది, గ్రామసభలో డీఎల్ఈవో సుధీర్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కూనూరు గ్రామాన్ని ఇప్పుడు మండలం నుంచి అయినవోలుకు మార్చాలని దీనిపై విచారణ చేపట్టాలని తెలపడంతో ఈ విషయంపై గ్రామ నిర్వహిచినట్లు తెలిపరాఉ. గ్రామాన్ని మండలంగా చేసి వరంగల్ జిల్లాలో కలపాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.పూరినత వివరాలను జిల్లా కలెక్టర్‌తోపాటు ప్రభుత్వంకు నివేదించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇల్లందుల కుమార్, ఉపసర్పంచ్ యాదనాల మంజుల, ఎంపీటీసీ చిరబోయిన సంధ్య, తెరాస మండల అధ్యక్షుడు జయపాల్‌రెడినడ, ఎంపీవో సుమన్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహం పెట్టడానికి జీవోజారీపట్ల హర్షం

**బచ్చన్నపేట, డిసెంబరు2 ప్రభాతవార్త :**

రాష్ట్రప్రభుత్వం సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహం ట్యాంక్‌బండ్‌పై పెట్టడానికి జీవో విడుదల చేయడం హర్షణీయమని తెరాస నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రెండునెలల క్రితం పాపన్న జయంతి, వర్ధంతి అధికారికంగా చేయడం హర్షణీయమని, అలాగే విగ్రహం గురించి కూడా జీవో విడుదల చేయడం హర్షణీయం అన్నారు. గౌడసంఘాల ఎన్నో సంవత్సరాల పోరాటం గుర్తించి జీవో విడుదలపట్ల సీఎం కేసీఆర్‌కు, కేటీఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, గౌడసంఘాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.






# అయ్యప్పలకు అన్నధాన కార్యక్రమం

**నెల్లికుదురు,డిసెంబర్ 2,ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని అయ్యప్పస్వాములకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయ



సూఫరిన్‌డెంట్ రూపేష్‌కుమార్ నేతృత్వంలో అన్నధాన కార్యక్రమం నిర్వహించినట్లు అయ్యప్ప సేవాసమితీ గురుస్వామి యాదిరాజు తెలిపారు .ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు భూతరాజు శ్రీనివాస్,కావటి కొంరెల్లీ,అండం శ్రీధర్,కందగట్ల ఈశ్వర్,రమేష్,పులి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాలల ధర్మయుద్ధ సభకు తాటికుమార్

**జనగామ, డిసెంబరు2 ప్రభాతవార్త :**

ఈనెల 6న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెనాలిలోజరిగే మాలల ధర్మయుద్ధ సభకు ప్రత్యేక అతిథిగా జనగామకు చెందిన తెలంగాణ రాష్ట్ర మాలమహాసభ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి తాటికుమార్‌ను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు. ఈ మేరకు ఆహ్వాన సంఘం తాటికుమార్‌కు ఆహ్వానాన్ని పంపింది.ఈసందర్భంగా కుమార్ మాట్లాడుతూ విద్య, ఆర్థిక సామాజికల సాధికారితపై ప్రధానంగా ఈ బహిరంగ సభ చర్చించనున్నదని ఆయన తెలిపారు. వేలాది మాలలు పాల్గొనే ఈ సమావేశంలో మాలల పట్లరెండురాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయి అనేదానిపై కూడా చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.తనతోపాటు మాల మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం నాగభూషణం కూడా ఈ సభలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

# సొంతశాఖ ఏర్పడడం హర్షణీయం

**పాలకుర్తి, డిసెంబరు2 ప్రభాతవార్త :**

స్త్రీ శిశుసంక్షేమ శాఖనుంచి విడిపోయిసొంత శాఖగా వికలాంగులు వయోజన సంక్షేమ శాఖ ఏర్పడడం హర్షణీయమని దయన్న దివ్యాంగులసేవాసమితి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు శీల అంజయ్య అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఎంతోమంది వికలాంగుల పోరాటంతో సీఎం కేసీఆర్ స్త్రీ శిశు సంక్షేమ వయోజన సంక్షేమశాఖ గా ఉన్న వికలాంగుల సంక్షేమశాఖ ప్రత్యేకంగా వికలాంగులు వయోవృద్ధుల శాఖగా మార్చడం హర్షణీయం అని అన్నారు. తమశాఖ స్వతంత్ర శాఖగా ఏర్పాటు చేసేందుకు కృషిచేసిన సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దయాకర్‌రావు, మంత్రి కొప్పుల ఈశ్వర్, వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్.కేతురెడ్డి వాసుదేవరెడ్డిలకుకృతజ్ఞతలు తెలిపారు. రేపుజరగబోయే ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని పెద్దఎతునతన పండుగగా నిర్వహించుకుంటామని తెలిపారు.

# ఆయిల్‌ఫామ్ పంటసాగు విస్తీర్ణం పెంచాలి

**జనగామ రూరల్, డిసెంబరు2 ప్రభాతవార్త :**

ఆయిల్‌ఫామ్ పంట సాగు విస్తీర్ణంలో భాగంగా శుక్రవారం జనగామ మండలం వడ్లకొండ గ్రామంలో మూడు ఎకరాల విస్తీర్ణంలో కొలనుపాక లక్ష్మినర్సయ్యకు చెందిన పొలంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారి కెఆర్.లత, ఏవో కరుణాకర్, హెచ్‌వో రవికాంత్, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రఘునందన్ పాల్గొని రైతు పొలంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు త్వరగా ఆయిల్‌ఫామ్ పంట సాగుకు ముందుకు వచ్చి సాగువిస్తీర్ణం పెంచాలని, పంట సాగుకోసం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారి లత తెలిపారు. ఆయిల్‌ఫామ్ పంట సాగుకోసం గ్రామంలో 20ఎకరాలు గుర్తించడం జరిగిందని తెలిపారు.




## అబద్ధాలతో మభ్యపెడుతున్న టిఆర్ఎస్

*గూడూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త*

ప్రతి విశయంలో టిఆర్ఎస్ పార్టీ అబద్దాలతో ప్రజలను ప్రలోభపెడుతున్నదని కాం గ్రెస్‌పార్టీ బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామిలు ఆరోపించారు. గూడూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దళితబంధు విశయంలో టిఆర్ఎస్ పూర్తి రాజకీయం చేస్తున్నదన్నారు. తమ పార్టీ కార్యకర్తలకు తప్ప నిజమైన దళిత లబ్దిదారులకు ఈ పథకం వర్తింపచేయడం లేదన్నారు. దళితబంధు పేరుతో దళితులను ప్రలాభోలాకు గురిచేస్తూ పార్టీలో చేర్చుకుంటున్నారని, టిఆర్ఎస్ తమ మోసపూరిత విధానాలను మానుకోవాలన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి దళితులను మోసం చేస్తూనే ఉందని ఆరోపించారు. అభివృద్ధిపై చెపుతున్న మాటల్లో వాస్తవం లేదన్నారు. చిత్తశుద్దితో గ్రామాల్లో అభివృద్ధి చేస్తే నిజాయితీగా ఓట్లు అడుక్కోవాలే తప్ప మోసపూరిత మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దన్నారు. గూడూరులో ఈనెల 1న ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సమక్షంలో కాం గ్రెస్‌పార్టీకి చెందిన వారు టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ప్రకటించుకున్నదానిలో ఎక్కువ మంది టిఆర్ఎస్ పార్టీ వారే ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో యాకుబ్‌పాషా, వేం శ్రీనివాసరెడ్డి, బీరం శ్రీపాల్‌రెడ్డి, రసూల్, యాకాంబ్రం, మల్లేష్, యాదగిరి పాల్గొన్నారు.



## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### మార్కెట్ చైర్మన్ నారాయణరావు

*కేసముద్రం, డిసెంబర్ 2, ప్రభాతవార్త*

వ్యవసాయ మార్కెట్ కమిటి, ఛాంబర్ ఆఫ్ కామర్ స ఆధ్వర్యంలో అమలు చేస్తున్న నియమ నిబంధనలను ఉల్లంఘించే ట్రేడర్లపై కఠిన చర్యలు ఉంటాయని మార్కెట్ చైర్మన్ మ ట్రి నారాయణ అన్నారు. ఆయన శుక్రవారం ఇక్కడ మాట్లాడుతూ ఇప్పటికే ఈ విధంగా వ్యవహరించిన నలుగురు ట్రేడర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టినట్లు తెలిపారు. ఏరోజు మార్కెటింగ్ సంబంధించిన ఖరీదు మొత్తాన్ని ఆరోజే సదరు రైతుకు చెక్కు రూపంలో లేదా నగదుగా అందివ్వాలని ఉన్న నిబంధలను ఎవరు ఉల్లంఘించినా ఇలాంటి చర్యలే ఉంటాయన్నారు. గతంలో రెండు ట్రేడింగ్ కంపెనీలు మార్కెట్ నిబంధనలను ఉల్లం ఘించిన క్రమంలో లైసెను లు రద్దు చేస్తామని హెచ్చరించిన తర్వాత సదరు కంపెనీలు మరోమారు ఇలాంటి తప్పిదం చేయబోమని, అలా జరిగితే కమిటీ తీసుకునే చర్యలకు తాము సిద్దమని లిఖితపూర్వంగా ఇచ్చారన్నారు. ఇదే పరిస్థితి పునరావృతం అయితే మాత్రం చర్యలు తప్పవన్నారు.



## బస్టాండ్ పునరుద్దరణ పనులు

*కేసముద్రం, డిసెంబర్ 2, ప్రభాతవార్త*

కేసముద్రంలోని ఆర్టీసి బస్టాండ్ పునరుద్దరణ పనులను తెలంగాణ వాచ్ డాగ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్యాల వీరన్న ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 సంవత్స రాల క్రితం నిర్మించిన ఈ బస్టాండ్ ఇంతకాలం నిరుపయోగంగా ఉందని, క్రమంగా శిథిల దశకు చేరుతున్న బస్టాండ్ అభివృద్ధి గురించి మహబూ బాబాద్ డిపో మేనేజర్ ధృష్టికి తీసుకుపోగా ఆయన సానుకూలంగా స్పందిం చారన్నారు. ఈనెల 3 నుండి బస్సు లను బస్టాండ్‌లోకి పంపిస్తామని హామీ ఇచ్చామన్నారు. ఈ క్రమంలో బస్టాండ్‌ను శుభ్రం చేయించినట్లు తెలిపారు. స్థానిక నాయకుడు బాలునాయక్, డాక్టర్ చంద్రశేఖర్‌లు, పంచాయితి సిబ్బంది ఇందుకు సహకరించారన్నారు. కేసముద్రం నుండి గూడూరు, నర్స ంపేట, ఇనుగుర్తి, తొర్రూరుకు బస్సు సౌకర్యం కూడా పునరుద్దరి ంచాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కొండబోయిన శ్రీనివాస్, గోపాల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్ష పదవికి రాజీనామా

*గంగారం, డిసెంబర్ 2, ప్రభాతవార్త*

కాంగ్రెస్‌పార్టీ గంగారం మండల అధ్యక్ష పదవికి తాను రాజీనమా చేస్తున్నట్లు జాడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈమేరకు శుక్రబారం ములుగు ఎమ్మెల్యేమ ధనసరి సీతక్కకు తన రాజీనామా పత్రాన్ని అందజేసారు. తనకు వ్యక్తిగతంగా ఉన్న పనుల ఒత్తిడి వల్ల పదవికి రాజీనామా చేస్తున్నానని, తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని ఆయన కోరారు. మూడు సంవత్స రాలుగా తాను మండల అధ య్క్షుడిగా విజయవంతంగా భాధ్యతలు నిర్వహించేందుకు సహకరించిన ఎమ్మెల్యే సీతక్కకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## కెసిఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

*కేసముద్రం, డిసెంబర్ 2, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో శుక్రవారం గోపా మండల శాఖ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసేందుకు శుక్రవారం ప్రభుత్వ జిఓ విడుదలైన సందర్భంగా గోపా హర్షం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా సర్వాయిపాపన్న చిత్రపటానికి తొలుత పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం సిఎం చి త్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్, మండల అధ్యక్షుడు కూటికంటి మధు, మాజీసర్పంచ్ కన్నె యాకయ్య, పెద్దగోని వెంకటేశ్వర్లు, గంధసిరి సోమన్న, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు ఎంపిడీఓగా చంద్రమోహన్

*గూడూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త*

గూడూరు మండల పంచాయతి అధికారిగా కె.చంద్రమోహన్ శుక్రవారం భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎంపిఓ ప్రసాదరావు కేసముద్రం మండలంకు డిప్యూటేషన్‌పై బదిలీ కాగా ఆయన స్థానంలో డిప్యూటేషన్‌పై వచ్చిన చంద్రమోహన్ శుక్రవారం విధుల్లో చేరారు. ఈమేరకు ఎంపిడిఓకు ఆయన జాయినింగ్ రిపోర్టు అందజేసారు. మండలంలోని పంచాయతి కార్యదర్శులు తమకు నిర్ధేశించిన పనులను క్రమం తప్పకుండా కొనసాగించాలని కోరారు.

## టిఎస్‌యుటిఎఫ్ మండల నూతనకమిటి ఎన్నిక

### -మండల అద్యక్షులుగా సుందర్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా భాస్కర్‌రావు

*గార్ల, డిసెంబర్2 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని సమతాహైస్కూల్ ఆవరణంలో శుక్రవారం నిర్వహించిన ఐక్య ఉపాద్యాయ ఫెడరేషన్ 7వ మండల మహసభలలో ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి గుగులోత్ భద్రు నాయక్ వ్యవహరించి మండల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. టిఎస్‌యుటిఎఫ్ మండల అద్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన





మాచర్ల సుందర్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా వి.భాస్కర్‌రావు,లను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపాద్యక్షులుగా ఎ.శివరాం ప్రసాద్, డి.స్వర్ణలత, కోశాధికారిగా మహ్మద్ అబ్దుల్ ఖాదర్, కార్యదర్శులుగా ఎం. మురళికృష్ణ, ఐ.షరీఫ్, ఎం.రాము, వై.పద్మ, ఎస్.వేణుకుమార్, వి.విజయ, కాగా మండల మహిళా కార్యదర్శిగా ఎల్.సునిత, అకాడమిక్ కన్వీనర్ సిహెచ్ సుబ్బారావు, సాంస్కృతిక కన్వీనర్ జి.సుజాత, ఆడిటర్ టి. తులసీదాస్,లను ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి తెలిపారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన అద్యక్ష ప్రధానకార్యదర్శి మాట్లాడుతు ఏకగ్రీవ ఎంపికకు సహకరించిన జిల్లా కమిటి, సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాద్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. సంఘం బలోపేతానికి తవంతుగా శాయశక్తులా కృషి చేస్తామని హమీఇచ్చారు. రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతు రాష్ట్రాల హక్కులను కాలరాస్తు కేంద్రప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలు చేయాలనే నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులలో అశాస్త్రీయ భావాలను పెంచేవిధంగా ఉన్న జాతీయ నూతన విద్యావిధానం 2022ని రద్దు చేయాలని, అంతేకాకుండా నూతన పెన్షన్ విధానాన్ని కూడ వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో ఉపాద్యాయ ఖాళీలను వెంటనే భర్తి చేయాలని, బదిలీలు, ప్రమోషన్లను వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం నూతన కమిటి నాయకులు, తదితర నాయకులు పాల్గొన్నారు.పి.నాగేశ్వరావు, ఎ.స్రవంతి, నాన్‌టీచింగ్ అంబేద్కర్, విమల, రాజశేఖర్, తదితరులున్నారు.

## 4న జిల్లా క్రాస్ కంట్రీ సెలక్షన్

*మహబూబాబాద్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:*

జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18న జరిగే రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీల కొరకు ఈ నెల 4న ఆదివారం ఉదయం 6:30 స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో క్రాస్ కంట్రీ పోటలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ బి. నాగమణి శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అండర్ 16 కొరకు పాల్గొనే అభ్యర్థులు 20, 22-02-2005 నుండి 22-02-2007 లోపు పుట్టినవారై ఉండాలి. అలాగే అండర్ 18 కొరకు పాల్గొనే అభ్యర్థులు 22-02-2003 నుండి 22-02-2005 లోపు పుట్టినవారై ఉండాలి. అండర్ 20 కొరకు పాల్గొనే అభ్యర్థులు 22-02-2001 నుండి 22-02 -2003 లోపు పుట్టినవారై ఉండాలి. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు జనన ధృవీకరణ ప్రతాలతో 6:30 గంటలలోపు హాజరు కాగలరు.

## మార్వన్ భాయ్ కుటుంబానికి బాదం పరామర్శ

*ములుగు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :*

పోరిక మార్వన్ మృతి చెందిన విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో పలువురు టిఆర్ఎస్ నాయకులు శు క్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, జిల్లా యూత్ కన్వీనర్ కోయిల మహేష్, సర్పంచుల ఫోరం ములుగు మండల అధ్యక్షులు పాప, మండల యూత్ కన్వీనర్ బైకాని సాగర్, పోరిక ఈశ్వర్ సింగ్ పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలు యువత తమ ఓటును నమోదు చేసుకోవాలి



ప్రభాతవర్తా ప్రతినిధి- హన్మకొండ

అన్ని వర్గాల ప్రజలు, యువత తమ ఓటును నమోదు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు, యువజన స్వచ్ఛందం స్వయం సహాయక సంఘ ప్రతినిధులు ఓటరుగా నమోదు చేసుకొని వారిని గుర్తించి నమోదు చేయుటకు సహకరించాలన్నారు. వైబ్‌సైట్ ద్వారా, ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఫారం ఆరు నింపి కొత్త ఓటరుగా నమోదు, 6బి తో ఆధార్ లింక్ చేసుకోవాలన్నారు. ఫారం 8 నింపి ఓటరు కార్డులో మార్పులు, సవరణ చేసుకోవాలన్నారు. చేర్పులు, మార్పులపై రాజకీయ పార్టీ ప్రతినిధులు అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలపాలన్నారు. ఓటరు నమోదు, అభ్యంతరాలను డిసెంబర్ 26లోగా పరిశీలన చేయాలన్నారు. ప్రతి ఒక్కరు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. కలెక్టర్ అట్టి ప్రకటణలో వెల్లడించారు.

## ప్రజా గ్రంధాలయంలో జిల్లా స్థాయి పోటీలు



భీమదేవరపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

ముల్కనూర్ ప్రజా గ్రంధాలయంలో ఉపన్యాస వ్యాసరచన క్విజ్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

ఈ నెల 9న కోదూరు రాజయ్య స్మారకార్థం 6 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు జూనియర్‌గా ఇంటర్మీడియట్ నుంచి ఆ పై స్థాయి విద్యార్థులు కలిగిన వారు సీనియర్స్ విభాగాలుగా విభజించి జూనియర్స్ వ్యాసరచన పోటీలో సైబర్ క్రైమ్ సేఫ్టీ మెజర్ అనే కథనం మీద సీనియర్స్ విభాగం చెందిన విద్యార్థులు ప్రజాస్వామ్యం ఓటు విలువ ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తామని ఉపన్యాస పోటీల్లో జూనియర్స్ విభాగానికి సినిమాలు క్రీడలు యువతపై ప్రభావం సీనియర్స్ విద్యార్థులు భారత రాజ్యాంగం రాజ్యాంగ మూలాలు రాజ్యాంగం పరిరక్షణ పౌరుల పాత్ర, ఉదయం 11.30 గంటల నుంచి 3 గంటల వరకు నిర్వహిస్తామని అనంతరం సీనియర్స్ విభాగం నుంచి నలుగురు జూనియర్స్ విభాగం నుంచి నలుగురు గ్రూపులుగా ఏర్పడి క్విజ్ పోటీలు నిర్వహిస్తామని అనంతరం ప్రథమ ద్వితీయ బహుమతులతో పాటు జ్ఞాపకం చేయబడునని ప్రజా గ్రంధాలయ నిర్వాహకులు తెలిపారు.

## తూర్పు ఎమ్మెల్యే పిఏను ఉరి తీయాలి

వరంగల్, ప్రబాతవార్త :

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరెందర్ వక్తిగత సహాయకుడు ఓ దళిత విధ్యార్థినిపై చేసిన లైంగిక దాడిని కొండా దంపతులు ఖండించారు. శుక్రవారం తూర్పు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ జిల్లా అద్యక్షుడు నాయిని రాజెందర్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా దంపతులు మాట్లాడుతూ దళిత విద్యార్థినిపై చేసిన లైంగిక దాడిలో నిందితుడిని కాపాడుకోవాలని చూస్తున్న అధికార పార్టీ తూర్పు ఎమ్మెల్యే భేషరతుగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అధికార ఎమ్మెల్యే అండదండలతో అహంకారంతో ఇలాంటి నీచపు పనులకు పాల్పడుతున్నారని, ఇలాంటివి పునారావృతం కాకుండ ఉండాలంటే నిందితుడిని వెంటనే ఉరితీయాలని అన్నారు. తెలంగాణ వచ్చినప్పటి నుండి మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, దాడులు, అరాచకాలు ఎక్కువయ్యాయని అన్నారు. తూర్పు ఎమ్మెల్యే భేషరతుగా రాజీనామా చేయాలని, బాదిత మహిళకు న్యాయం జరిగే వరకు తాము వెన్నంటే ఉంటామని అన్నారు. అధికార బలంతో అక్రమ అరెస్టులు చేసినా భయపడేది లేదని కొండ దంపతులకు పోలీస్ స్టేషన్లు పోలీసులు కొత్తేమికాదిని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. టిఆర్ఎస్‌కు వినాశకాలే వివరీత బుద్దిగా మారిందని అందుకే రాష్ట్రంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు పి.ఎ లు ఇలాంటి దారుణాలకు ఒడిగడుతున్నారని అన్నారు. పోలీసులు చిత్త శుద్ధితో దర్యాప్తు చేయాలని సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపి బాధితురాలికి న్యాయం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ వరంగల్ జిల్లాల కాంటెస్టెడ్ కార్పోరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు కొండా యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మంచుగడ్డలా కరుగుతున్న ప్రభుత్వ భూములు



(మొదటి పేజీ తరువాయి..)

అయితే కొంతమంది బడా నాయకులు చెట్లు పెట్టిన భూమిని చదును చేసి అధికారులు హద్దులు ఏర్పాటుచేస్తే వాటిని తొలగించి దర్జాగా ఆ భూమిని విక్రయాలు జరుపుతున్నారు. ఈ విషయంపై గతంలో అనేక పత్రికలలో కథనాలుగా రావడం జరిగింది. అయినా ఏ మాత్రం కదలిక లేదు. జిల్లా నడిబొడ్డున కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాదారుల చేతుల్లో అన్యాక్రాంతం అవుతుంటే కాపాడాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు బాహా టంగానే విమర్శిస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ ల్యాండ్లతో పాటు అనేక ప్రభుత్వ భూములు కొంతమంది బడా నాయకుల ఆధీనంలో ఉన్నాయి. అలాంటి నాయకులపై ఇప్పటివరకు ఎన్ని ఆరోపణలు వచ్చినా చర్యలు తీసుకోకపోవడం కారణమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏదో ఒక చోట పేదలు గుంట జాగలో ఇల్లు నిర్మించుకొంటే వెంటనే అధికారులు పేదలు వేసుకున్న ఇళ్లను తొలగిస్తారు. వారికో న్యాయం, బడా నాయకులకో న్యాయమా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కబ్జాకు గురైన భూములను స్వాధీనం చేసుకొని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని పలువు కోరుతున్నారు.

**భూమి కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నాం.**

**మున్సిపల్ డీఈ ఉపేందర్**

పట్టణంలోని నందినగర్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాకు గురి కాకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటికే ఆ భూమికి సంబంధించిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కబ్జాకు పాల్పడ్డ వ్యక్తులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



భీమదేవరపల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త

భీమదేవరపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎల్ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ చేతుల మీదుగా ముల్కనూర్ వంగర మాణిక్యాపూర్ గ్రామాలకు చెందిన నలుగురు లబ్ధిదారులకు రూ. 1 లక్ష 92వేల లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు అధ్యక్షులు షరీఫుద్దీన్ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాదుగుల కొమురయ్య కండ సుధాకర్ శ్రీనివాస్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## హన్మకొండలో దారుణం.. హాస్టల్ యువతిపై

# అత్యాచారం..

(మొదటి పేజీ తరువాయి..)

బాల సముద్రంలో లేడీస్ హాస్టల్ నడుపుతున్న ముగ్గురు నిందితులలో ఒకరైన వి శోభ తన హాస్టల్‌లో ఉంటున్న యువతిని బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించడంతో ఈ భయంకరమైన చర్య ప్రారంభమైంది. శోభ యువతిని తన బంధువుల్లో ఒకరైన విజయ్‌కుమార్ (నిందితుడు)తో శారీరక సంబంధం పెట్టుకోవాలని ఒత్తిడి చేసింది. అతను ఒక నెల పాటు బాలికను చిత్రహింసలకు గురి చేసి, శివతో సంబంధాలు పెట్టుకోకపోతే వీడియోలు, చిత్రాలను లీక్ చేస్తానని ఆమెను బెదిరించాడు. సిద్ధిపేట జిల్లాకు చెందదిన 23 ఏళ్ల న్యాయ విద్యార్థినిని నిందితులు పదే పదే ఒత్తిడి చేయడంతో విసిగిపోయిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. విజయ్‌కుమార్, శివ తనపై పలుమార్లు అత్యాచారం చేశారని యువతి పోలీసులకు తెలిపింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటటీ ప్రివెన్షన్ యూక్ట్ కింద ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ)లోని సంబంధిత సెక్షన్ల కింద కూడా కేసు నమోదు చేశారు. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీరామ్ విజయోత్సవ యాత్రకు మంత్రికి ఆహ్వానం

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ

సర్వేజన సుఖినోభవంతు అనే లోకహితంతో ప్రతి జిల్లాలో 45 రోజుల పాటు ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన శ్రీరామ్ విజయోత్సవ యాత్రకు ఈ నెల 7వ తేదీన పాలకుర్తిలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అథితిగా రావాలని ఇస్కాన్ (ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్ నెస్) ప్రతినిధులు శుక్రవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని హైదరాబాద్ మంత్రి నివాసంలో కలిసి ఆహ్వానించారు. ఈ నెల 4వ తేదీన ఈ యాత్ర ప్రారంభోత్సవానికి శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి శంషాబాద్ వద్ద హారతి ఇస్తారని, రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి హరీష్ రావు యాత్రను హైదరాబాద్‌లోని హైదర్‌నగర్ నుంచి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. పాలకుర్తి ఈ యాత్ర 7వ తేదీన చేరుతుందని, 8వ తేదీ వరకు యాత్ర కార్య క్రమా లుంటాయని, ఈ కార్యక్రమానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా వ్యవరించాలని కోరారు. ఇస్కాన్ వారి శ్రీరామ్ విజయోత్సవ యాత్ర రోజు కచ్చితంగా పాలకుర్తిలో ఉండి, స్వామి వారి ఆశీస్సులు తీసుకుంటానని, పాలకుర్తి ప్రజల శ్రేయస్సు కోసం జరిపే కార్యక్రమాలలో తన వంతు పాత్ర పోషిస్తానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.

